RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :354 సోమవారం , ఏప్రిల్ 20 , 2026, పేజీలు -20 వెల :5/-

## మహిళా రిజర్వేషన్‌ను అడ్డుకున్న టీఎంసీని శిక్షించండి

తెలంగాణ పత్రిక ప్రతినిధి



లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు వీగిపోవడంతో విపక్షాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శల దాడి కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీతో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ కుమ్మక్కై దిగువసభలో మహిళా రిజర్వేషన్ బిల్లును - మిగతా2లో

## శ్రీలంక ప్రధాని హరిణి అమరసూర్యతో ఉప రాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్ భేటీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి



భారత ఉప రాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్ తన రెండు రోజుల అధికారిక శ్రీలంక పర్యటనలో భాగంగా ఆదివారం ఆ దేశ ప్రధాని హరిణి అమరసూర్యతో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, ప్రజల మధ్య సంబంధాలను మెరుగు పరచడం పై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు. - మిగతా2లో

## మహిళా రిజర్వేషన్ బిల్లు.. కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల తూటాలు..




తెలంగాణ పత్రిక ప్రతినిధి

లోక్ సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుని వారికి ద్రోహం చేశారంటూ ఎన్డీయే నేతలు ఘాటుగా విమర్శిస్తున్నారు. డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ సీట్ల పంపిణీలో అన్యాయం చేయాలని చూశారని ఇండి కూటమి నేతలు మండిపడుతున్నారు. మహిళా బిల్లును డీలిమిటేషన్‌కు ముడిపెట్టడంపైనా ఆగ్రహిస్తున్నారు. దీనిపై తెలంగాణలో నిరసనలు, ఆందోళనలతో ఈ వ్యవహారం రసవత్తరంగా మారింది. మహిళా రిజర్వేషన్లపై తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎంపీ కడియం కావ్య, వరంగల్ మేయర్ - మిగతా2లో

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ.. ఏం చర్చించారంటే..



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్‌భవన్‌లో ఆదివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంట మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఉన్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాల పై సీఎంతో గవర్నర్ చర్చించారు. విద్యారంగానికి సంబంధించి వివిధ అంశాల పై మాట్లాడారు. విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించాలని గవర్నర్ సూచించారు. - మిగతా2లో

## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ త్వరగా కోలు కోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్ కల్యాణ్.. - మిగతా2లో

## ఢిల్లీలో కేంద్రమంత్రి విందుకు సీఎం రేవంత్ హాజరు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఢిల్లీలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఇచ్చిన అల్పాహార విందుకు హాజరయ్యారు. కేంద్రమంత్రి అధికారిక నివాసంలో జరిగిన ఈ కార్యక్రమం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఈ భేటీలో కేంద్ర మంత్రులు హెచ్‌డీ కుమారస్వామి, రామ్మోహన్ నాయుడు, - మిగతా2లో

## 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి



మహిళా రిజర్వేషన్ల అమలుకు ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యతిరేకం కాదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం సాయంత్రం మహిళల గురించి మాట్లాడారని తెలిపారు. 2027 జనగణన తర్వాత డీలిమిటేషన్ జరగాలని.. కానీ మోదీ తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఎన్నిక ల్లో లబ్ధి పొందడం - మిగతా2లో

## భవన నిర్మాణ రంగ కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి వివేక్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి




భవన నిర్మాణ రంగం సహా అన్ని రంగాల కార్మికులను ఆదుకునేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ మేరకు తగిన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్లు ఇచ్చేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని మంత్రి - మిగతా2లో

## హైదరాబాద్ పోలీసుల 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0'.. దేశవ్యాప్తంగా 52 మంది అరెస్ట్

తెలంగాణ పత్రిక ప్రతినిధి



దేశవ్యాప్తంగా విస్తరించిన భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను హైదరాబాద్ నగర పోలీసులు ఛేదించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0' పేరుతో చేపట్టిన ఈ ఆపరేషన్ లో భాగంగా 9 రాష్ట్రాల్లో 32 మంది బ్యాంకు అధికారుల తో సహా మొత్తం 52 మందిని అరెస్టు చేశారు. ఈ వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఆదివారం మీడియాకు వెల్లడించారు.వారం రోజుల పాటు 16 ప్రత్యేక పోలీసు బృందాలు మహారాష్ట్ర, - మిగతా2లో

## శ్రీలంక ప్రధాని హరిణి అమరసూర్యతో ఉప రాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్ భేటీ

-మొదటిపేజీ తరువాయి

ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సానాయకేతో కూడా సమావేశమయ్యారు. భారత్ అనుసరిస్తున్న 'నేబర్‌హుడ్ ఫస్ట్' (పొరుగు దేశమే మొదటి ప్రాధాన్యత) విధానానికి తాము కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. శ్రీలంకలోని భారత సంతతి తమిళుల కోసం భారత్ చేపట్టిన గృహ నిర్మాణ ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు. మూడో దశలో భాగంగా నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు వర్చువల్ పద్ధతిలో అందజేశారు. ఇప్పటివరకు 50,000 ఇళ్లు పూర్తి కాగా, మరో 10,000 ఇళ్ల నిర్మాణం నాలుగో దశలో కొనసాగుతోంది. ఇటీవల శ్రీలంకను వణికించిన 'దిత్వా' తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునర్నిర్మాణ పనుల కోసం భారత్ ప్రకటించిన 450 మిలియన్ డాలర్ల ప్యాకేజీ అమలుపై కూడా నేతలు సమీక్షించారు. శ్రీలంక ప్రతిపక్ష నేత సజిత్ ప్రేమదాస కూడా ఉప రాష్ట్రపతిని కలిసి ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. భారత ఉప రాష్ట్రపతి శ్రీలంకలో ద్వైపాక్షిక పర్యటన చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఆయన నువారా ఎలియా ప్రాంతంలో పర్యటించి, అక్కడ నివసిస్తున్న భారత సంతతి తమిళులతో నేరుగా మాట్లాడనున్నారు. అలాగే అక్కడి ప్రసిద్ధ సీతా ఆలయాన్ని కూడా సందర్శించనున్నారు.

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ.. ఏం చర్చించారంటే..

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో పలు కీలక అంశాల పై సీఎంతో గవర్నర్ చర్చించారు. విద్యారంగానికి సంబంధించి వివిధ అంశాల పై మాట్లాడారు. విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించాలని గవర్నర్ సూచించారు. ఇందుకు సంబంధించి విద్యార్థులతో ప్రమాణం చేయించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జూన్ 12వ తేదీన ఎల్బీస్టేడియంలో గవర్నర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమంపై సీఎంతో చర్చించారు. పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ల సమయంలోనే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రమాణపత్రం తీసుకోవాలని సూచించారు. గవర్నర్ సూచనలు అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకుం టామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత కొంతకాలం గా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్ కల్యాణ్.. శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్.. "పవన్ కల్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆశిస్తున్నాను" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## హైదరాబాద్ పోలీసుల 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0'.. దేశవ్యాప్తంగా 52 మంది అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా విస్తరించిన భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను హైదరాబాద్ నగర పోలీసులు ఛేదించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0' పేరుతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో భాగంగా 9 రాష్ట్రాల్లో 32 మంది బ్యాంకు అధికారులతో సహా మొత్తం 52 మందిని అరెస్టు చేశారు. ఈ వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. వారం రోజుల పాటు 16 ప్రత్యేక పోలీసు బృందాలు మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్ రాష్ట్రాల్లో ఏకకాలంలో ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అరెస్టయిన వారిలో సైబర్ నేరగాళ్లకు సహకరించిన 32 మంది బ్యాంకు అధికారులు, మోసపూరిత లావాదేవీల కోసం తమ ఖాతాలను వాడటానికి అనుమతించిన 15 మంది మ్యూల్ ఖాతాదారులు, నేరగాళ్లకు ఈ ఖాతాలను అందించే ఐదుగురు మధ్యవర్తులు ఉన్నారు. ఇండస్‌ఇండ్ బ్యాంకుకు చెందిన ఆరుగురు, బంధన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన ఐదుగురు చొప్పున, ఫెడరల్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకుకు చెందిన నలుగురు చొప్పున అధికారులతో పాటు మరో ఐదు ప్రైవేట్ బ్యాంకులకు చెందిన అధికారులు కూడా అరెస్టయిన వారిలో ఉన్నారు. నిందితుల నుంచి 26 మొబైల్ ఫోన్లు, 14 చెక్ బుక్కులు, ఒక ల్యాప్‌టాప్, 21 షెల్ కంపెనీ స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. పెట్టుబడుల మోసాలు, ట్రేడింగ్ ఫ్రాడ్స్, 'డిజిటల్ అరెస్ట్' వంటి సైబర్ నేరాలు పెరిగిపోవడంతో ఈ ఆపరేషన్ చేపట్టామని సజ్జనార్ తెలిపారు. ఫిబ్రవరి 2026లో 'ఆపరేషన్ ఆక్టోపస్-1' ద్వారా రూ. 150 కోట్ల లావాదేవీలకు సంబంధించిన 117 మందిని అరెస్ట్ చేశామని, దానికి కొనసాగింపుగా బ్యాంకు అధికారులను లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ ప్రారంభించామని వివరించారు. సరైన కేవైసీ ధృవీకరణ లేకుండానే మ్యూల్ ఖాతాలు తెరుస్తూ సైబర్ నేరగాళ్లకు ప్రైవేట్ బ్యాంకులు సహకరిస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని కమిషనర్ పేర్కొన్నారు.

# మహిళా రిజర్వేషన్‌ను అడ్డుకున్న టీఎంసీని శిక్షించండి

-మొదటిపేజీ తరువాయి

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిష్ణుపూర్‌లో ఆదివారం నాడు జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, వికసిత్ భారత్ కలల సాకారం, దేశాభివృద్ధికి భారత రాజకీయాల్లో మహిళలకు మరింత భాగస్వామ్యం కల్పించాలని కేంద్రం కోరుకుంటోందని అన్నారు. అయితే బెంగాల్ తల్లులు, చెల్లెళ్లను టీఎంసీ వంచించిందని ఆరోపించారు. ప్రజలను నిరంతరం దోచుకోవడమే కాకుండా బెంగాల్ మహిళలకు దక్కాల్సిన హక్కులను టీఎంసీ దక్కనీయడం లేదని తప్పుపట్టారు. 'బెంగాల్ మహిళలు 33 శాతం రిజర్వేషన్ కోరుతున్నారు. ఇందుకు నేను భరోసా కూడా ఇచ్చాను. 2029 నుంచే రిజర్వేషన్ అమలు చేయాలని మహిళల కోరికగా ఉంది. అందుకోసం మేము ప్రయత్నాలు సాగించాం. అయితే తమ మహా జంగిల్ రాజ్‌ను సవాలు చేస్తారనే కారణంగా మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలు, ఎంపీలు కావడానికి టీఎంసీ ఇష్టపడటం లేదు. 33 శాతం రిజర్వేషన్ మహిళలకు దక్కకుండా కాంగ్రెస్‌తో కలిసి టీఎంసీ కుట్రపూరితంగా అడ్డుకుంది' అని ప్రధాని విమర్శలు గుప్పించారు.

**బెంగాల్‌లో బీజేపీ గెలుపు తథ్యం**

భారతీయ జనతా పార్టీ అంటేనే మహిళా సాధికారత, భద్రతకు కట్టుబడిన పార్టీ అని, ఆ కారణంగానే బీజేపీకి మహిళల నుంచి నిరంతర ఆదరణ లభిస్తోందని మోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని, అది తెలిసే ప్రజలను టీఎంసీ బెదిరిస్తోందని విమర్శించారు. 'టీఎంసీ గూండాలు' వెంటనే లొంగిపోవాలని, మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మాత్రం వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కాంగ్రెస్, టీఎంసీలు గిరిజన వ్యతిరేకులని, 2022 రాష్ట్రపతి ఎన్నికల్లో గిరిజన అభ్యర్థి ద్రౌపది ముర్ముపై అభ్యర్థిని పోటీగా నిలబెట్టారని విమర్శించారు. బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం వస్తే పేద మహిళలకు ఉచిత రేషన్ ఇస్తామని, ప్రజల రేషన్‌ను ఎవరూ తన్నుకుపోనీయమని చెప్పారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరుగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడతాయి.

# మహిళా రిజర్వేషన్ బిల్లు.. కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల తూటాలు..

-మొదటిపేజీ తరువాయి

ఈ అంశం పై బీజేపీ తీరును ఎండగడుతూ విమర్శలు గుప్పించారు. రాజ్యాంగానికి కమలం పార్టీ తూట్లు పొడుస్తోందని ఎంపీ కడియం కావ్య మండిపడ్డారు. ఆ పార్టీ నాయకులు ఆడవారిపై ప్రేమ ఉన్నట్లు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహించారు. మహిళల పక్షపాతి కాంగ్రెస్ మాత్రమేనని, బీజేపీకి ఓటు అడిగే కనీస హక్కు లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముందు పెట్టి కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసే కుట్ర చేశారని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణ ధ్వజమెత్తారు. ఆడవారిపై అఘాయిత్యాలను అరికట్టడంలో ఆ పార్టీ పూర్తిగా విఫలమైందని అన్నారు. దేశ సమగ్రత దెబ్బ తీయటం కోసం బీజేపీ ప్రయత్నిస్తోందని మేయర్ గుండు సుధారాణి ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌కు కాంగ్రెస్ వ్యతిరేకమంటూ దుష్ప్రచారం చేయటం సరికాదని హెచ్చరించారు. థర్డ్ క్లాస్ పార్టీ టికెట్లు, దొంగల ముఠాకు కేరాఫ్ బీజేపీ అంటూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులెన్నో చెప్పాలని బీజేపీ నేతలను డిమాండ్ చేశారు. ఓట్ల కోసం ప్రధాని మోదీ దొంగ నాటకాలు ఆడుతున్నారంటూ ఆయన విమర్శలు గుప్పించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై కుట్ర చేశారని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. వారి కుట్రలను ఇండి కూటమి తిప్పికొట్టిందని సంతోషం వ్యక్తం చేశారు. దక్షిణాదికి, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. కాగా, ఈనెల 17న 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2/3 వంతు మెజారిటీ లేకపోవడంతో అది వీగిపోయింది. దీంతో డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల బిల్లులను కేంద్రం వెనక్కి తీసుకుంది.

# ఢిల్లీలో కేంద్రమంత్రి విందుకు సీఎం రేవంత్ హాజరు

-మొదటిపేజీ తరువాయి

ఈ భేటీలో కేంద్రమంత్రులు హెచ్‌డీ కుమారస్వామి, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ రఘురామకృష్ణరాజు, బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ వంటి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి రాకతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. ఆయన దాదాపు గంటపాటు అక్కడే ఉండి, తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, సమన్వయం, కేంద్రం నుంచి అందాల్సిన సహకారం వంటి అంశాలపై నేతల మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అయితే, ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మలకు పలు కీలక విజ్ఞప్తులు చేశారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణలో ఏర్పాటు చేయాల్సిన బయ్యారం గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌పై వారికి వినతిపత్రం సమర్పించారు. అలాగే, హైదరాబాద్‌కు కేటాయించిన ఎలక్ట్రిక్ బస్సులను త్వరగా అందించాలని, రాష్ట్రంలోని పలు పారిశ్రామిక ప్రాజెక్టులకు సహకరించాలని కోరారు. ఈ భేటీ కేవలం స్నేహపూర్వకమైనదేనని, దీనికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని కార్యక్రమ నిర్వాహకులు శ్రీనివాసవర్మ స్పష్టం చేసినప్పటికీ, ఇది రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ ఈ సమావేశంపై విమర్శలు గుప్పించింది.

# 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

మహిళా రిజర్వేషన్ల అమలుకు ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యతిరేకం కాదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శనివారం సాయంత్రం మహిళల గురించి మాట్లాడారని తెలిపారు. 2027 జనగణన తర్వాత డీలిమిటేషన్ జరగాలని.. కానీ మోదీ తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం 16,17,18 తేదీల్లో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు పెట్టారని ప్రస్తావించారు. ఆదివారం హైదరాబాద్ వేదికగా మీడియాతో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు 2023లోనే ఆమోదం పొందిందని తెలిపారు. 2024 తర్వాత మహిళా రిజర్వేషన్లను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.

**ఇండియా కూటమిపై బీజేపీ దుష్ప్రచారం..**

543 లోక్‌సభ స్థానాలకు 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని ఇద్దరు లోక్‌సభ సభ్యులు తప్ప అందరూ ఒప్పుకున్నారని కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందే మోదీ, అమిత్ షాలని చెప్పుకొచ్చారు. 33 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అమలు చేసినా తమకు ఇబ్బందేమిలేదని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమిపై బీజేపీ దుష్ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. తాము మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని.. డీలిమిటేషన్‌కు వ్యతిరేకమని స్పష్టం చేశారు. డీలిమిటేషన్ చేయాలంటే అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

**గత విధానాలను అమలు చేయాలి..**

ఉత్తర భారతం, దక్షిణ భారతం మధ్య అంతరం లేకుండా డీలిమిటేషన్ చేయాలని కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో ఇందిరాగాంధీ, వాజ్‌పేయి అనుసరించిన విధానాలను అమలు చేయాలని కోరారు. డీలిమిటేషన్‌ను ఇష్టం వచ్చినట్లుగా చేసుకుని ఎప్పటికీ అధికారంలో ఉండాలని బీజేపీ భావించడంతోనే తాము వ్యతిరేకించామని అన్నారు. బీజేపీ చేసే దుష్ప్రచారాన్ని మహిళలు పట్టించుకోవద్దని సూచించారు. ఎస్ఐఆర్‌ను ఏ విధంగా అమలు చేసి.. వారి ఇష్టం వచ్చినట్లుగా ఎలా ఓట్లు తొలగించారో చూశామని ప్రస్తావించారు. అలాగే, డీలిమిటేషన్ ద్వారా వారి ఇష్టం వచ్చినట్లుగా చేసుకోవాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నాలు చేసిందని కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భవన నిర్మాణ రంగ కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి వివేక్..

-మొదటిపేజీ తరువాయి

భవన నిర్మాణ రంగం సహా అన్ని రంగాల కార్మికులను ఆదుకునేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ మేరకు తగిన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్లు ఇచ్చేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాకు భవన నిర్మాణ కార్మికుల సంఘ భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. త్వరలోనే లేబర్ బోర్డు ఏర్పాటు చేసి అన్ని రంగాల కార్మికులకు లేబర్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ప్రమాద బీమా అందేలా కార్యాచరణ సిద్ధం చేస్తామని వివేక్ భరోసా కల్పించారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి తన తండ్రి కాకా వెంకటస్వామి కృషి చేశారని మంత్రి వివేక్ చెప్పుకొచ్చారు. అప్పటి ప్రధాని పీవీ నరసింహారావుతో కొట్లాడి మరీ సింగరేణి భూముల రక్షణ, కార్మికుల పెన్షన్లకు ఎంతో చేశారని పేర్కొన్నారు. కాకా వెంకటస్వామి మార్గంలోనే కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలనేది తన తపనంటూ చెప్పుకొచ్చారు మంత్రి. కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులకు ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచామని.. గిగ్ వర్కర్స్ భద్రత కోసం చట్టాన్నీ అసెంబ్లీలో ప్రవేశపెట్టామని అన్నారు. హమాలీల సంక్షేమానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకు రావడానికి కృషి చేస్తామన్నారు వివేక్. సిద్దిపేటలో జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం భవనానికి స్థల కేటాయింపుతో పాటు దాని నిర్మాణానికీ మాట ఇస్తున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. కేవలం ఓట్ల కోసం మాత్రమే మాజీ మంత్రి హరీశ్ రావు ఇక్కడ హామీలు ఇచ్చారని మంత్రి వివేక్ వెంకటస్వామి మండిపడ్డారు.

తెలంగాణ పత్రిక
సోమవారం
ఏప్రిల్ 20 , 2026
కరీంనగర్


# మహిళా రిజర్వేషన్ బిల్లుపై విపక్షాల వైఖరి శోచనీయం: బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా మహిళలు 33 శాతం రిజర్వేషన్ల కోసం ఆశగా ఎదురుచూస్తున్న ఈ సమయంలో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వ్యవహారం అత్యంత శోచనీయమని ఆయన విమర్శించారు. మహిళలు ఈ బిల్లుపై ఆనందోత్సాహాలతో ఉండగా, ఆ ఉత్సాహాన్ని విపక్షాలు నీరుగార్చాయని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి మహిళా సాధికారతపై నిజమైన చిత్తశుద్ధి లేదని, కేవలం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలకే అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో ఉందని విమర్శించారు. సామాన్య మహిళలు అసెంబ్లీ, పార్లమెంటుకు వెళ్లడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదని ఆరోపించారు. అలాగే సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, కాంగ్రెస్ నాయకుడు ఆది శ్రీనివాస్ ఇద్దరూ మహిళా బిల్లు విషయంలో స్వార్థ రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంటులో ఒక్క ఎంపీ కూడా లేని బీఆర్ఎస్ పార్టీ, బిల్లును వ్యతిరేకించిన వర్గాల్లో చేరడం సిగ్గుచేటని అన్నారు. మహిళా రిజర్వేషన్లు అమలైతే తమ రాజకీయ అవకాశాలు దెబ్బతింటాయనే భయంతోనే కొంతమంది నేతలు బిల్లుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసే వరకు వెనక్కి తగ్గదని గోపి స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు రానున్న రోజుల్లో మహిళలే తగిన రాజకీయ సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు బరకం లక్ష్మీ, నవీన్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండ వర్షిని, నరేష్, మెరుగు మంజుల, శ్రీనివాస్, ఉరవకొండ లక్ష్మీ, రాజు, వేమనపల్లి శోభ, గుర్రం మనసూర్య, వేముల వైశారి, జిల్లా కోశాధికారి రామలింగారెడ్డి, జిల్లా ఆఫీస్ ఇన్‌చార్జ్ బాగయ్య, వంతడుపుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడాన్ని నిరసిస్తూపెద్దపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్,రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన - బీజేపీ నాయకులు





పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 19( తెలంగాణ పత్రిక )

నిన్న పార్లమెంట్ లో నారీ శక్తి మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడానికి నిరసిస్తూ, ఈరోజు పెద్దపల్లి పట్టణ కేంద్రంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్,రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యంలో ఇదొక చీకటి రోజు ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు 33% రిజర్వేషన్లతో మహిళా నేతృత్వంలో అభివృద్ధికి బాటలు వేస్తుంటే కాంగ్రెస్ మరియు ఇండి కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకొని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయి కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే ఇందిరాగాంధీ, సోనియా గాంధీ,ప్రియాంక గాంధీలు మాత్రమే డిలిమిటేషన్ సాకుతో ఎక్కడ మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టి బిజెపికి ఎక్కడ క్రెడిట్ ఇస్తారు అన్న అక్కసుతో ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం రానున్న ఎన్నికల్లో మహిళలందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, మహంత కృష్ణ, ఒల్లె తిరుపతి, ఎర్రోళ్ళ శ్రీకాంత్, ఉప్పు కిరణ్, వెన్నంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిలు గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, మామిడి ఉమేష్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కుమార్, శివయ్య, గాదసి సతీష్, పోగుల రాజు,పూదరి హరీష్, రాజేష్,కుక్క అంజి, ఆనందరావు, బొడ్డుపల్లి సంపత్, అంజి, వేణు, ఆవుల శ్రీనివాస్, రమ, శిరిషా, లక్ష్మి, సంధ్య ,తదితరులు పాల్గొన్నారు.

# గుండె నొప్పితో తల్లడిల్లిన బాధితునికి ప్రాణవాయువుతో ఊపిరిపోసిన 108 సిబ్బంది



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్:19

ఉన్నట్టుండి ఓ వృద్ధుడి కి ఛాతీలో భరువెక్కిన నొప్పి,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,టెన్షన్ తో సతమతం శరీరం అంత చమటలు వెంటనే ఆసుపత్రికి వచ్చాడు, బాధితుడి నీ పరీక్షించిన వైద్యులు గుండె సంబంధిత పని తీరులో సమస్య ను గమనించి, బీపీ, షుగర్ లెవెల్ పెరిగి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు గమనించిన వైద్యులు మెరుగైన వైద్యసేవల కొరకు జిల్లా ఆసుపత్రి కి రిఫర్ చెయ్యగా తీవ్రమైన ఛాతీలో నొప్పి ,బీపీ, షుగర్ లెవెల్ తో ఇబ్బంది పడుతున్న పేషెంట్ ను ఆక్సిజన అందిస్తూ, బీపీ, షుగర్ లెవెల్ , పల్స్ రేటునీ మానిటర్ చేస్తూ ఈఆర్సిపి డాక్టర్ వినయ్ సూచన,సలహాలతో ప్రథమ చికిత్స అందిస్తూ గుండె నొప్పితో బాధపడుతున్న బాధితునికి ధైర్యం చెపుతూ ఆసుపత్రికి సురక్షితంగా తరలించి ప్రాణాన్ని నిలిపారు. తక్షణమే స్పందించి ప్రాణవాయువు అందిస్తూ,ప్రథమ చికిత్స సేవలు అందిస్తూ ఆసుపత్రికి తరలించిన అంబులెన్స్ సిబ్బందికి బాధిత కుటుంబం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనలో 108 సిబ్బంది ఈఏంటి



శివలింగంప్రసాద్, పైలట్ కోటి ,బాధితుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

# కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి సంగారెడ్డికి బదిలీ

కామారెడ్డి, ఏప్రిల్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి బదిలీ అయ్యారు. సంగారెడ్డి అడిషనల్ ఎస్పీగా ఆమెను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో కామారెడ్డి డీఎస్పీలుగా మాత్రమే ఇక్కడ పని చేసేవారు. 15 నెలల పాటు మొట్టమొదటిసారిగా సబ్ డివిజన్ ఏఎస్పీ స్థాయి అధికారిణిగా చైతన్య రెడ్డి 2025 జనవరి 1 న బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో దాదాపు 15 నెలల పాటు పనిచేశారు. ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విధుల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. కేసుల విచారణలో పారదర్శకత పెంచేలా చర్యలు తీసుకున్నారు. జిల్లాలో ముఖ్యంగా షీ టీం బలోపేతం కోసం కృషి చేశారు. గ్రామాల్లో షీ టీంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పొక్సో కేసుల విచారణతో నిక్కచ్చిగా వ్యవహరించారు.తప్పు చేసిన వ్యక్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నారు. దాంతో కేసుల విషయంలో ఏఎస్పీ వద్దకు వెళ్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించారు. మహిళా సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పొక్సో కేసు బాధితులతో ప్రత్యేకంగా మాట్లాడి వారిలో భరోసా నింపే ప్రయత్నం చేయగా ఇటీవల అనేక కేసులు నమోదయ్యాయి. వాటిలో చాలా మందికి శిక్షలు కూడా పడ్డాయి. ఏఎస్పీ బదిలీ తర్వాత కొత్తగా ఎవరు రానున్నారనేది ఇప్పటివరకు తెలియరాలేదు.



# వైద్య ఖర్చులకు లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు చేసిన ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19

దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామానికి చెందిన దొడ్డాకుల గిరిబాబు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొందుతుండగా సర్జరీ కొరకు అవసరమైన లక్ష రూపాయలను ప్రభుత్వం నుంచి ఎల్ఓసి ద్వారా మంజూరు చేసి ఆసుపత్రిలో గిరిబాబు ని పరామర్శించి స్వయంగా చెక్కును అందజేసిన శాసనసభ్యులు జారె ఆదినారాయణ.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



ఊర్కొండ ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్య సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు కలుసుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులు చెన్న కిష్టారెడ్డి, శివన్న,మనోహర్, వనజమ్మకి పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.40 సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్రులు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పూర్వ విద్యార్థులు అబ్దుల్ జబ్బార్, దత్తాచారి, ఆంజనేయులు, కృష్ణయ్య, కృష్ణా రెడ్డి, వహీద్, శ్రీనివాస్ గౌడ్, యూసుఫ్ పాషా, వెంకటేశ్వర రెడ్డి, శాయి రెడ్డి, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ రబ్, పాషా, విష్ణుమూర్తి, భాగ్యమ్మ, సుగుణ తదితరులు ఉన్నారు.

# ఏప్రిల్ 20 లోగా దరఖాస్తులు, మేనేజ్మెంట్ లేఖలు సమర్పించిన వారి పేర్లు తొలి జాబితాలో పరిశీలన

- -ఏప్రిల్ 20 తర్వాత వచ్చే దరఖాస్తులు తదుపరి జాబితాలో పరిశీలన
- -ఒరిజినల్ మేనేజ్మెంట్ లేఖలకే ప్రాధాన్యం
- -జిరాక్స్ పత్రాలు పరిగణనలోకి రావు
- -డిపిఆర్ఓ జగన్

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్- 19 ( తెలంగాణ పత్రిక )

ఏప్రిల్ 20 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించి, దరఖాస్తులతో పాటు సంబంధిత ఒరిజినల్ మేనేజ్మెంట్ లేఖలను డిపిఆర్ఓ కార్యాలయంలో అందజేసిన మీడియా ప్రతినిధుల పేర్లు మొదటి జాబితా కొరకు పరిశీలన చేసి కమిటీ ఆమోదం మేరకు అక్రెడిటేషన్ లు మంజూరు చేయనున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి బి. జగన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం ఉన్న అక్రెడిటేషన్ కాలపరిమితి ఏప్రిల్ 30తో ముగియనున్నందున నూతన అక్రెడిటేషన్ లు జారీ చేయవలసి ఉన్నదని, మీడియా ప్రతినిధుల అక్రెడిటేషన్ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ఏప్రిల్ 20 లోగా వచ్చిన పేర్లను మొదటి జాబితాలో, తదుపరి వచ్చే దరఖాస్తులు, మేనేజ్మెంట్ లేఖలను రెండవ విడతలో పరిశీలించ నున్నట్లు తెలిపారు. జిరాక్స్ లేదా కలర్ జిరాక్స్ మేనేజ్మెంట్ లేఖలను పరిగణలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. అర్హత గల మీడియా ప్రతినిధులు సూచించిన మార్గదర్శకాలను అనుసరించి దరఖాస్తులు సమర్పించాలని డీపీఆర్ఓ జగన్ ఒక ప్రకటనలో కోరారు.

# సినీ తార అనన్య నాగళ్ళ మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ పంజా బాలరాజు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, తెలంగాణ పత్రిక

సిరిసిల్లలో జరుగుతున్న షూటింగ్ కార్యక్రమాల నిమిత్తం విచ్చేసిన సినీ తార ఇలియానాను ప్రభాత దర్శిని తంగళ్లపల్లి మండల రిపోర్టర్ పంజా బాలరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రాన్ని సినీ చిత్రీకరణకు అనువైన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆయన అభిలాష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సినీ రంగ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి







-రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోండి.
-మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి,మంత్రి సీతక్క

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 19:

నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ములుగు జిల్లాలోని ఇంచర్ల గ్రామ శివారులోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను అందించి బైక్ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి సీతక్కతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వేదికపై అందరితో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై, అవగాహన కల్పించేల చేస్తున్నామని తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్క వాహనదారులు తూచా తప్పకుండా పాటించాలని, సురక్షిత ప్రయాణం కుటుంబాలకు సంతోషాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు. వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవింగ్ చేయడంలో నిర్లక్షం వహిస్తే ప్రాణహాని తప్పదని హెచ్చరించారు. పోలీస్ శాఖ వాహన తనిఖీలు చేసేది కేవలం ప్రజా సంక్షేమం కోసమే అని, ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని, మీ కోసం మీ ఇంటి వద్ద కుటుంబం వేచి ఉందనే విషయాన్ని గుర్తు చేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని తెలియచేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయవద్దని, మితిమీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు అని పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తు చేసుకుంటూ క్షేమంగా ప్రయాణించాలని కోరారు. స్వీయ రక్షణ భద్రత నియమాలు పాటిస్తూ గమ్యస్థానాలను చేరాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మీ కుటుంబాలతో పాటు అవతలి వ్యక్తి కుటుంబాలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందనే విషయాన్ని అవగతం చేసుకొని పూర్తిగా మద్యపాన డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనాలు ఓవర్టేజ్ చేసే సమయంలో కచ్చితంగా కుడివైపు నుంచి చేయాలని ప్రమాదాలకు గురి కాకుండా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రంలో 20 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని ఏటా 7500 మంది చనిపోతున్నారని దేశవ్యాప్తంగా 1,50,000 మంది వరకు మరణిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. టూవీలర్ నడిపి వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎవరు కూడా రాసి డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. వెనకాల కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల్లో మెరిసిన ఆరాధ్య

-వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, తెలంగాణ పత్రిక

రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ మరియు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తంగళ్లపల్లి లోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని ఎం. ఆరాధ్య వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి సాధించింది.ఈ విజయానికి గుర్తింపుగా జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారిమ అగ్రవాల్ ఆమెకు ధృవపత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమం జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్కూల్ సైన్స్ టీచర్ మమత పాల్గొన్నారు.

## తెలంగాణ సత్తెమ్మకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం అగ్రహారానికి చెందిన ప్రముఖ ఉద్యమకారిణి తెలంగాణ సత్తెమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించడమే కాకుండా, స్వయంగా పాడె మోసి తన గౌరవాన్ని చాటుకున్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో సత్తెమ్మ అత్యంత చురుకైన పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో ప్రతిరోజూ పాల్గొంటూ, "జై తెలంగాణ" నినాదమే ఊపిరిగా జీవించిన ధీరవనిత ఆమె అని స్మరించుకున్నారు. స్వరాష్ట్ర సాధన కోసం సత్తెమ్మ చేసిన పోరాటం, ఆమె అంకితభావం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కేటీఆర్ కొనియాడారు. ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేటీఆర్ పాటు వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహ రావు, మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ, రాష్ట్ర నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఇతర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని సత్తెమ్మకు కన్నీటి వీడ్కోలు పలికారు.

## గోశాలకు గడ్డి కట్టలు విరాళంగా అందజేసిన సర్పంచ్ లు,హనుమంతు పటేల్



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19

కోటగిరి మండలంలోని బస్వాపూర్ గ్రామస్థుల సహకారంతో బోధన్ ఏక చక్రేశ్వర గోశాలకు 200 కడ్డీ కట్టలను బస్వాపూర్ గ్రామస్తులు సహకారంతో వారి సొంత ఖర్చులతో మూడు ట్రాక్టర్ల గడ్డిని బోధన్ గోశాలకు తరలించడం జరిగిందన్నారు. గోసేవకులుగా ముందుకు వచ్చిన దాతలు స్థానిక సర్పంచ్ లు రెడ్డి రామకృష్ణ, పుట్ట శ్రీధర్, హనుమంతు పటేల్, బీర్కూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సీతలే రమేష్ ఆధ్వర్యంలో బోధన్ గోశాలకు తరలించడం జరిగిందన్నారు. గోశాలలోని ఉన్న గోవుల కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 200 గడ్డివాములను విరాళంగా గోశాల యాజమాన్యానికి పంపించినందుకు గోసేవకులుగా ముందుకు వచ్చిన స్థానిక సర్పంచులకు హనుమంతు పటేల్ కు,బస్వాపూర్ రైతులకు గోశాల యజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకటి ప్రకాష్ నాయక్ మైనార్టీ నాయకులు గ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మిన నాయకుని వెంట నడిచిన కరుడుగట్టిన కాంగ్రెస్ వాది

-కార్యకర్తల పార్టీ అభిమానుల జనం మెచ్చిన నాయకుడు బలమైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

తెలంగాణ పత్రిక సూర్యాపేట ఏప్రిల్19






సూర్యాపేట రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రధాన అనుచరుడు ఆ రాముడు కి లక్ష్మణుడు ఎలాగో దామన్నకు అలాగా వేనన్న ,భక్తిలో హనుమంతుడుల వేనన్న, దామన్న భక్తుడు. దామన్న సేనలకు సర్వ సైన్యఅధ్యక్షుడిగా ఉంటూ దామన్న కోసం 40 సంవత్సరాల నుండి దామన్న అనుచరుడిగా కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడిగా ఉంటున్న వ్యక్తి కోప్పుల వేనారెడ్డి. విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ లో ఎన్ ఎస్ యు ఐ లో స్టూడెంట్ లీడర్ గా కొనసాగుతూ దామన్న కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీ కోసం బలంగా పనిచేసిన వ్యక్తి వేనరెడ్డి.ప్రస్తుతం మార్కెట్ కమిటీ చైర్మన్ గా సూర్యాపేటకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దామన్నా ఆశీస్సులతో ఎప్పుడో పెద్ద పెద్ద పదవులు వచ్చే అవకాశం ఉన్న దామన్న అనుచరుడుగానే కొనసాగాడు .ఎమ్మెల్సీ, జడ్పీ చైర్మన్ లాంటి పదవులు పొందే అవకాశం వచ్చిన అప్పటి ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చెప్పిన తాను దామన్న సేవకునిగా ఉంటానని చిరునవ్వుతో చెప్పిన వ్యక్తి. చాలామంది ముఖ్యమంత్రులతో వేనా అని పిలిపించుకునే చనువు ఉన్న వ్యక్తి కొప్పుల వేనారెడ్డి. దామన్నకు బలంగా ఉండే సూర్యాపేట తుంగతుర్తి నియోజకవర్గం ప్రతి గల్లీ కార్యకర్త నుండి వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్, మార్కెట్ చైర్మన్ లు కార్యకర్తలను గుర్తు పెట్టుకొని పేరు పెట్టి పిలిచే వ్యక్తి వేణరెడ్డి. రెండు నియోజకవర్గాల పార్టీ కార్యకర్తల మీద అంత గ్రిప్ ఉన్న వ్యక్తి, దామన్న పిలుపుమేరకు మామూలు కార్యకర్తలను నాయకులుగా తయారు చేసిన వ్యక్తి కొప్పుల వేన రెడ్డి. , దామన్న సేవలో తన కుటుంబానికి కూడా చాలా తక్కువ సమయం కేటాయించి తన నమ్ముకున్న వ్యక్తి కోసం పని చేసిన వ్యక్తి వేన రెడ్డి. నియోజకవర్గంలో తన గురువు దామన్న స్వల్ప ఓట్ల తేడాతో త్రిముక పోటీ లో ఓడిపోవడంతో ఇక్కడ ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉండటం, ప్రోటోకాల్ బలమైన లీడర్ ఇక్కడ సూర్యాపేటలో లేకపోవడం వలన ఇక్కడ లోకల్ గా అందుబాటులో ఉండటానికి రాంరెడ్డి దామన్న తన ప్రియ శిష్యుడని కోప్పుల వేణారెడ్డిని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించు కున్నారు. తరువాత కొద్ది రోజులలో తమ ప్రియతమ నాయకుడు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి స్వర్గస్తులు కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దదిక్కులు కోల్పోయి బాధపడుతున్నారు. ప్రతి ఎన్నికలలో ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి యొక్క బాగోగుల కోసం శ్రమించే నిత్య కష్టపరుడు . మార్కెట్ కమిటీ చైర్మన్ కంటే మున్సిపల్ చైర్మన్ గా ఉంటే వందల కోట్ల తో సూర్యాపేట ను అభివృద్ధి చేయవచ్చని పార్టీ అభిమానుల కార్యకర్తల ప్రజల కోరిక మేరకు మున్సిపల్ బరిలో వేన రెడ్డి ఉండాలని పార్టీ కార్యకర్తలు ,అభిమానులు కోరుకున్నారు. అయిన సామాజిక సమీకరణం లో భాగంగా పార్టీ సూచనలతో పట్టణంలో అధికంగా ఉన్నటువంటి వైశ్య సామాజిక వర్గానికి పార్టీ సూచనలతో మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ఇవ్వడం జరిగింది.నాయకుడికి నమ్మిన పార్టీకి పార్టీ గెలిచిన ఓడిన నేనున్నానంటూ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన దామన్న వెంట ఉన్న వ్యక్తి వేనారెడ్డి, రాంరెడ్డి దామన్న కార్యకర్తల సర్వ సైన్య అధ్యక్షుడిగా ఉండి కార్యకర్తలకు పార్టీ నాయకులకు సేవ చేస్తున్న నాయకుడు కొప్పుల వేణారెడ్డి. పార్లమెంట్ ఎన్నికల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఆదేశానుసారం సూర్యాపేట నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కష్టపడిన వ్యక్తి కొప్పుల వేన రెడ్డి. బలమైన నాయకుడు కార్యకర్తల నేతనియోజక వర్గం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి కొప్పుల వేన రెడ్డి నిజాయితీకి, విలువలకు నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడినటువంటి కరుడుగట్టిన కాంగ్రెస్ వాది. ప్రతిపక్షాన్ని వచ్చే ఎన్నికలలో బలంగా తయారు కాకుండా చేయడానికి, అద్భుతమైన వ్యూహాలు చతురతను ప్రదర్శించిన వ్యక్తి వేనారెడ్డి .మామూలు వ్యక్తులు ఉంటే ప్రతిపక్షం ఇంకా బలంగయి పార్టీకి ఇబ్బందులు అవుతాయని అందుకే ప్రజలతో కార్యకర్తలతో అభిమానులతో అత్యధిక సంబంధాలు కలిగినటువంటి బలమైన నాయకుడు కొప్పుల వేనారెడ్డి కి మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠంపై ఉండాలని రాంరెడ్డి దామోదర్ రెడ్డి కోరుకున్నారు. 40 సంవత్సరాల నుండి నిస్వార్థ సేవకుడిగా ఉన్న వేన రెడ్డి ల ఉండాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సూర్యాపేట తుంగతుర్తి ప్రజలు అభిమానులు కోప్పుల వేనారెడ్డి లాంటి నాయకుడిగా ఎదగాలని కోరుకుంటారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి సకాలంలో రక్తం అందజేత

-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి, ఏప్రిల్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సునీల్ గౌడ్ సబ్ స్టేషన్ లో ఆపరేటర్ విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తాన్ని బచ్చు శ్రీధర్, జయరాజ్ ల సహకారంతో సకాలంలో అందజేయడం జరిగింది అని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి కావాలసిన రక్తాన్ని అందజేయడానికి నిరంతరాయంగా కృషి చేస్తున్నామని, సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉంటాయని అన్నారు. రక్తదాతలకు అభినందనలు తెలియజేశారు.






# ముదిరాజుల సంఖ్యను తక్కువ చేసి చూపడం సరికాదు

**-ముదిరాజ్ పోరాట సమితి అధ్యక్షుడు శ్రీనివాస్**

కామారెడ్డి, ఏప్రిల్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలో జనాభా లెక్కలు అధ్వానంగా చేపట్టారని ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ ఆరోపించారు. కేసీఆర్ హయాంలో సకల జనుల సమ్మెలో 2014-15 లో ముదిరాజ్లు 46 లక్షలు ఉండేవారని తెలిపారు. గత 12 ఏళ్లలో ఉన్న జనాభాను రేవంత్ రెడ్డి ప్రభుత్వం 26 లక్షలకు తగ్గించిందన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ముదిరాజ్ సమాజం అంతరించి పోతుందా.. అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత అధ్వానంగా జాతులను ఎక్కువ, తక్కువగా చూపుతూ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. ముదిరాజ్లను బీసీ డీ నుంచి ఏ లోకి మార్చాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉందని, దాని గురించి పట్టించుకోవడం లేదన్నారు. మత్స్యశాఖలో ముదిరాజ్లకు సమానహక్కులివ్వాలి 98 జీవో ప్రకారం మత్స్య శాఖలో ముదిరాజ్లకు సమానమైన హక్కు ఇవ్వాలని ఉందని పేర్కొన్నారు. ముదిరాజ్ల మీద సీఎంకు ఎలాంటి ప్రేమ ఉందో ఈ లెక్కలతో స్పష్టం అవుతోందన్నారు. వాకాటి శ్రీహరికి మంత్రి పదవి ఉన్నా ఒకటేలేకున్నా ఒకటేనని, ఇప్పటివరకు ముదిరాజ్ల అంశాన్ని సీఎం దగ్గర చర్చించలేదన్నారు. కార్పొరేషన్ ఛైర్మన్ను చేసినా ఒక్క రూపాయి కేటాయించలేదని, అలాంటప్పుడు కార్పొరేషన్ దేనికి.. ఛైర్మన్ పదవి ఎందుకు..? అని ప్రశ్నించారు. పేరుకే కార్పొ రేషన్, ఛైర్మన్ ఉన్నారని, పేరుకే ఎమ్మెల్యే మంత్రి ఉన్నారని మండిపడ్డారు. ముదిరాజుల జనాభా లెక్కలను 20 లక్షలకు కుదించి ముదిరాజ్లను తొక్కేశారన్నారు. ఎన్నికల్లో బీసీ డి నుంచి ఏ లోకి మారుస్తామని హామీ ఇచ్చారన్న విషయం గుర్తుందా అని ప్రశ్నించారు. ఇకనైనా మంత్రి, ఛైర్మన్లకు కనువిప్పు కలగాలని, ఈటల రాజేందర్, బండ ప్రకాష్ లాంటి వాళ్ళు ముందుకు రావాలన్నారు. ముదిరాజ్ హక్కుల సాధన సమితి ప్రభుత్వం మీద పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.



# ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19

జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఆదివారం వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు మీ సేవ కేంద్రాల మేనేజర్లతో గూగుల్ మీట్ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధార్ ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు కల్పించినట్లుగానే ప్రతి రైతుకు 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడి) కేటాయించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టబడినట్లు తెలిపారు. భూమి కలిగిన ప్రతి రైతుకు సంబంధించిన భూ యాజమాన్య వివరాలు, వ్యక్తిగత సమాచారం ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రీ రూపొందించబడుతుందని చెప్పారు. రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ రికార్డులను రైతుల ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడీ జారీ చేయడం జరుగుతుందని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయడం ద్వారా ఎటువంటి కొత్త చట్టబద్ధ యాజమాన్య హక్కులు కల్పించబడవని స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రభుత్వ రికార్డులలో ఉన్న భూ వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ను అనుసంధానం చేయడం జరుగుతుందని, ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం తదుపరి విడతల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. రాబోయే వర్షాకాలం సీజన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ, మొక్కజొన్న, పత్తి, ధాన్యం కొనుగోలు, యూరియా ఇతర ఎరువుల పంపిణీకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని స్పష్టం చేశారు. రైతులు తమ ఆధార్ కార్డు, భూ యాజమాన్య పాస్బుక్, ఆధార్కు అనుసంధానమైన మొబైల్ నంబర్తో సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవచ్చని, లేక సమీప మీ సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే ఫార్మర్ ఐడీ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, మీసేవ కేంద్రాల వారు తమ పరిధిలోని ప్రతి రైతుకు అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.




# ఎమ్మెస్,లాంగర్ బీడీ కంపనీ లో పనిచేయు బీడీ కట్టలకు బుర్ర లు (బాక్స్ లు)పెట్టె కార్మికుల కు 26 వేల వేతనాలు ఇవ్వాలి

**-బహుజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిద్ధ రాములు**

కామారెడ్డి, ఏప్రిల్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు ఎమ్మెస్,లాంగర్ బీడీ కంపనీ నిజామాబాదు హెడ్ ఆఫీసు పరిధిలో, నిజామాబాదు జిల్లా బస్వాపూర్, కామారెడ్డి, పాల్వంచ, నిర్మల్ జిల్లా, దెగామ్, బైంసా, మెదక్ జిల్లా ,నిజాం పేట్, లచ్చపేట్, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ తంగళపల్లి, చంద్ర పేట, తదితర బీడీ సెంటర్ లో పనిచేయు, బీడీ కట్టలకు, బుర్ర లు,(బాక్స్ లు) పెట్టె కార్మికుల, రాష్ట్ర సదస్సు, కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రం లో మునూర్ కాపు కళ్యాణ మండపం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, కామారెడ్డి జిల్లా నాయకులు, కుమ్మరి రవి, అధ్యక్ష తన జరిగింది, ముఖ్య అదితి గా, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి యం, అంజనేయులు, అతిథి గా,పాల్వంచ గ్రామ సర్పంచ్, కే,శేఖర్, పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెస్,లాంగర్ నిజామాబాదు హెడ్ ఆఫీసు పరిధిలో బీడీ కట్టలకు బుర్ర లు,(బాక్స్ లు) పెట్టె కార్మికుల కు పై యాజమాన్యం తో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కమిటీ తో చేసుకొన్న వేతన ఒప్పందం, తేదీ-30-4-2026,నాటికి ముగుస్తుంది, ఇట్టి విషయంలో, కార్మికులకు, నేలకు 26000/-ల వేతనాలు పెంచాలని, సమన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, కంపనీ మేనేజర్ల వేధింపు మను కోవాలని, బీడీ సెంటర్ల,లో బీడీ ప్యాకర్లు కు సమానంగా, బీడీ కట్టలకు బుర్ర లు బాక్స్ లు పెట్టె కార్మికుల ను భర్తీ చేయని తదితర డిమాండ్లను పై యాజమాన్యం తక్షణమే పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ నాయకులు ,కామారెడ్డి జిల్లా నాయకులు, బాల్ కిషన్,లాంగర్, పాల్ంచ బీడీ సెంటర్,నుండి, బీడీ ప్యాకర్లు, శంశు,రాజు,దుర్గా య్య,బుర్ర బాక్స్ లు,పెట్టె కార్మికులు, నిచిత,పి, పద్మ, సిరిసిల్ల, జిల్లా కేంద్రం, చందంపేట బీడీ సెంటర్ జాహెదా, వనజ, తంగళపల్లి, బీడీ సెంటర్ లత,లావణ్య, ముస్తాబాద్, బీడీ సెంటర్ డి, యదమ్మ, ప్రవిణ, నిజాం పేట్, సెంటర్ పద్మ, రజిత, బస్వాపూర్, బీడీ సెంటర్, సుజాత, సరళ, సిద్దిపేట బీడీ సెంటర్, ప్యాకర్లు,కే, రాజు,బుర్ర కార్మికులు,లావణ్య, అనిత, తదితరులు పాల్గొన్నారు, అనంతరం ఈ కార్యక్రమం లో బీడీ కంపనీ లో పనిచేయు ,బీడీ టేకేదార్ ,పాల్వంచ గ్రామ సర్పంచిగా ఎన్నికైనా శ్రీ, కే,శేఖర్కి, శాల్వాతో సన్మానం చేశారు, వెల్పుగొండ గ్రామంలో, పాల్వంచ సెంటర్ బీడీ ప్యాకర్లు, కుమ్మరి, రవి,ఉపసర్పంచిగా, యెల్లయ్య, వార్డ్ నెంబరు గా ఎన్నికయ్యారు, వారి నీ శాలువా తో సన్మానించారు,



# తెలంగాణ ఉద్యమస్ఫూర్తితో డంపు యార్డ్ ఉద్యమం మొదలవ్వాలి

**-పార్టీలకు అతీతంగా పోరాడుదాం..**
**-డంపు యార్లును ప్రారదోలుదాం..**
**-బిఆర్ఎస్వీ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్..**

హుజూరాబాద్ /వీణవంక, ఏప్రిల్ 19( తెలంగాణ పత్రిక).

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని ఏర్పాటు చేసిన నిరాహార దీక్షలో ఆదివారం బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం సిర్సపల్లి ఐలోని మల్లన్న దేవాలయంలో పట్నాల ఉత్సవాల మహోత్సవంలో పాల్గొని, డంపింగ్ యార్డ్ ఉద్దేశించి గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..ఎండాను సైతం లెక్కచేయకుండా గత నెల రోజులుగా మీరు చేస్తున్న ఈ పోరాటానికి నా ధన్యవాదాలు అని అన్నారు. హుజూరాబాద్ చౌరస్తా ఉద్యమాలకు పుట్టినిల్లులాంటిది. గత నెల రోజులుగా స్థానిక ప్రజలు డంపింగ్ యార్డ్ వద్దు అని నిరసన తెలుపుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిమకుట్టినట్లు కూడా అనిపిస్తలేదు. జిల్లా మంత్రి గా ఉన్న పొన్నం ప్రభాకర్ కనీసం ఈ దీక్ష శిబిరం వైపు చూస్త లేదు.ఈ డంపింగ్ యార్డ్ వల్ల హుజురాబాద్ పట్టణం తో సహా పక్కన ఉన్న గ్రామలు పంట పొలాలు పాడి పశువులు నాశనం అయ్యే పరిస్థితి ఉంది.డంపింగ్ యార్డ్ పనులు మొదలైతే ప్రజలు జీవిత కాలం పాటు అనారోగ్య సమస్యలతో బాధపడాల్సిన పరిస్థితి నెలకొంది. రేవంత్ రెడ్డి హుజురాబాద్ మీద కోపంతో ఈ డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఈ నియోజకవర్గం లో ఎమ్మెల్యే గెలవలేదు కాబట్టి,మనం అందరం ఐక్యంగా ఉండి ఈ పోరాటం కొనసాగిస్తు డంపింగ్ యార్డ్ ను రద్దు చేసుకుందాం. డంపింగ్ యార్డ్ రద్దు కోసం మీరు ఏ కార్యక్రమం తీసుకున్న ఈ ప్రాంత బిడ్డాగా మీకు అండగా ఉంటానన్నారు.



# ఐదేళ్ల బాలుడిని దారుణంగా హత్య చేసిన తల్లి, ప్రియుడి ల అరెస్ట్




కామారెడ్డి, ఏప్రిల్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఐదేళ్ల బాలుడిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన కామారెడ్డిలో కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. పోలీసుల విచారణలో విస్తుపోయే అంశాలు వెలుగు చూశాయి. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కన్నతల్లే తన ప్రియుడిని పురమాయించి హత్య చేయించిందని తేలింది. ఈ మేరకు కామారెడ్డి పట్టణ సీఐ నరహరి పత్రిక విలేకరులకు వివరాలు వెల్లడించారు. సీఐ కథనం ప్రకారం.. రాజంపేటకు చెందిన రజిత అలియాస్ లక్ష్మీకి అర్గొండ గ్రామానికి చెందిన భాస్కర్తో 2014లో వివాహం అయింది. వీరికి ఐదేళ్ల కుమారుడు శ్రావణ్, ఎనిమిదేళ్ల కూతురు సమీరా ఉన్నారు. అయితే భర్తతో గొడవల కారణంగా ఆరు నెలల క్రితం రజిత(లక్ష్మీ) తన ఇద్దరు పిల్లలతో కలిసి శ్రీరాంనగర్ కాలనిలో ఉంటోంది. ఆమె కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్లో స్వీపర్గా పని చేస్తోంది. ఈ క్రమంలో స్థానికంగా ఉండే లక్ష్మీనర్సింలు అనే వ్యక్తితో ఆమెకు వివాహేతర సంబంధం ఏర్పడింది. కాగా, వివాహేతర సంబంధానికి తన కొడుకు అడ్డుగా ఉన్నాడని లక్ష్మీనర్సింలుతో కలిసి ఆమె పన్నాగం పన్నింది. ఎప్పటిలాగే శుక్రవారం విధులకు లక్ష్మీ వెళ్ళగానే సాయంత్రం సమయంలో శ్రావణ్(5)ను గొంతు పిసికి, నోరు-ముక్కు మూసి నేలకేసి కొట్టి కంట్లో కారం చల్లి దారుణంగా హత్య చేసినట్లు తెలిపారు.

# డంపు యార్డుకు వ్యతిరేకంగా సిర్సపల్లి ఐలోని మల్లన్న ఆలయంలో భారీగా పట్నాలు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..**



హుజురాబాద్ /వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 19( తెలంగాణ పత్రిక).

హుజురాబాద్ మండలం సిర్సపల్లి లో ఆదివారం మల్లన్న దేవాలయం సమీపంలో డంపింగ్ యార్డ్కు వ్యతిరేకంగా భారీ మల్లన్న పట్నాలలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హుజురాబాద్లో డంపింగ్ యార్డ్కు వ్యతిరేకంగా సిర్సపల్లి ఐలోని మల్లన్న దేవాలయం సమీపంలో భారీగా మల్లన్న పట్నాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రజలకు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..“మల్లన్న దేవాలయం పవిత్రతకు భంగం కలిగే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం అసలు అంగీకరించలేమని, ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు దుర్వాసన, కాలుష్యం పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. భూగర్భ జలాలు కలుషితం కావడంతో పాటు పంట భూములు దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. పశువుల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుంది.” అని అన్నారు.“ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, దేవాలయ పవిత్రత అన్నీ ముఖ్యమైనవి. ప్రజలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. అవసరమైతే ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. ప్రజల సమస్యలపై మాట్లాడటం నా బాధ్యత. భయభ్రాంతుల గురిచేసి సిఐడి కేసులు పెట్టిన, హుజురాబాద్ ప్రజల కోసం ఎన్ని కేసులైన భరిస్తా, కేసులు పెట్టినా, ఒత్తిడులు తీసుకువచ్చినా ప్రజల కోసం పోరాటం ఆపేది లేదు” అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు, రైతులు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని డంపింగ్ యార్డ్ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# కన్నం రఘుకు ఘన నివాళి

**-మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సంతాపం**

సిరిసిల్ల జిల్లా,ఏప్రిల్19, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రామన్నపేట గ్రామ మాజీ సర్పంచ్, బహుజన సమాజ్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కన్నం రఘు అనారోగ్యంతో నిన్న మృతి చెందారు. ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఇందిరమ్మ పథకం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేత



కామారెడ్డి, ఏప్రిల్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మించుకొని నూతన గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. బట్ట స్రవంతి, మధు మన్నే లావణ్య, నరేష్ లు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో, సంగమేశ్వర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని ప్రభాకర్ రెడ్డి, దోమకొండ మండల మాజీ వైస్ ఎంపీపీ పుట్ట బాపు రెడ్డి , నీల నర్సింలు, నీల పోచవ్వ,సదుగు సిద్ధ రాములు, శీలం అశోక్, బట్ట మనోహర్, చాకలి రాము, బట్ట స్వామి, కొమ్ముదశరథం, బట్ట చిన్న స్వామి, బట్ట చంద్రబాబు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19




మార్చి 20వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా యాకన్న

దేవరుప్పుల, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి వరంగల్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన కాశ బోయిన యాకన్న నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి వ్యవస్థాపకులు సందెల సునీల్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఉద్యమ సమయంలో ఉద్యమకారులతో కలిసి యాకన్న ఎంతో కృషి చేశాడని, ఉద్యమకారులకు స్ఫూర్తిని అందించాడని, ఆయన సేవలకు గుర్తింపుగా ఈ అవకాశం కల్పించినట్టు సునీల్ పేర్కొన్నారు. ఈ మేరకు యాకన్నకు ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించినట్టు ఆయన వెల్లడించారు. అనంతరం యాకన్న మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన సునీల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ప్రజావాణి - గిరివాణి కార్యక్రమం ఐటీడీఏ ఏటూరునాగారంలో

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 19:



సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈ నెల 20వ తేదీన సోమవారం ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం

ఇల్లంతకుంట 19 ఏప్రిల్ తెలంగాణ పత్రిక

హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని శ్రీశ్రీశ్రీ విష్ణుసేవా నందగిరి స్వామీజీ పిలుపునిచ్చారు. ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి గ్రామంలోని హరిహర దేవాలయంలో ఆదివారం జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్ ఎస్ ఎస్. స్థాపన జరిగిందని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి,





సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్.ఎస్.ఎస్. అని, దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని వివరించారు. హిందూ చైతన్యంతో దేశంలో అన్ని రంగాలు పరిపుష్టం అయ్యాయని పేర్కొన్నారు. పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు . సమ్మేళనంలో విద్యార్థులచే వేయబడిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి. సామూహిక భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా ,కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సహ శారీరక్ ప్రముక్ ఎలిగేటి వంశీ, కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు, నిర్వహణ సమితి అధ్యక్షులు మల్లు గారి దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటి రెడ్డి శ్రీనివాస్, కోశాధికారి అయ్యన్న గారి హరికృష్ణ రెడ్డి,గాలిపల్లి సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, నర్సపేట గ్రామ సర్పంచ్ బెంద్రం శంకరమ్మ, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి రచన, నిర్వహణ సమితి సభ్యులు చిలుముల బాలనాగచారి, రమణారెడ్డి, సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని డ్రైనేజీ కాలువలు

-వాటర్ క్యూరింగ్ మరిచిన సదరు కాంట్రాక్టర్.
-వాలు పోసిన,కుదింపలేదు సిమెంటు సరిగా పడని చోట రంధ్రాలు.
-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19:

ములుగు జిల్లా ఎటునాగారం మండలం కొయ్యగూడ ఎల్లాపూర్ గ్రామపంచాయతీ ప్రధాన రహదారికి ఇటీవల ప్రభుత్వం డ్రైనేజీ కాలువలు మంజూరు చేసింది. ప్రభుత్వం మారింది మా ఊరి రూపురేఖలు మారుతాయి అభివృద్ధికి అభివృద్ధి బాటలో నడుస్తుందని అనుకున్న కళ్ళ ఊహాలకే అంకితం అయ్యేలా ఉంది. కోయగూడా ఎల్లాపూర్ గ్రామ పంచాయతీ ప్రధాన రహదారి వెంట డ్రైనేజీ కాలువలను ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసింది.కానీ టెండర్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ తూతు మంత్రంగా నిర్మిస్తున్నాడు. పనులు మొదలు పెట్టి సుమారు నెల రోజులు పూర్తి కావస్తుంది కనీసం ఒకటి రెండు సార్ల కంటే ఎక్కువగా ఒక్కసారి కూడా వాటర్ క్యూరింగ్ చెయ్యలేదని,పోసిన రోజు కాలువలకు నాణ్యత లేదని ,కుదించడం లేదని,నాణ్యతగా పొయ్యడం లేదని,రంధ్రాలు పడిగ్యాప్ ఏర్పడుతుందని దాని వలన రానున్న రోజుల్లో పూర్తిగా కూలిపోతాయని,గత సంవత్సరం లో రోడ్డు నిండా నిలిచి ఇళ్లలోకి వచ్చాయని మరల ఇలాంటి పరిస్తితి వస్తుందని వాపోయారు. ప్రభుత్వం మంజూరు చేసిన సైడ్ కాలువల నిర్మాణంలో నాణ్యత పాటించాలని,ప్రతి రోజు వాటర్ క్యూరింగ్ కొట్టించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గగ్గురి శేషమ్మ రాంనగర్ నివాసి సైడ్ కాలువలు నిర్మాణ పనులు చేపట్టినప్పటినుండి ఇప్పటి వరకు వాటర్ క్యూరింగ్ చేయడంలేదని ప్రతి రోజు ఎవరి ఇంటి ముందు వాళ్ళమే నీళ్ళు చల్లుకుంటున్నాము. కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా పనులు చేపడుతున్నాడని ఇది తరతరాల వరకు ఉండే నిర్మాణం కాబట్టి దీని మీద ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని అన్నారు. గగ్గురి నాగేంద్రం గ్రామ నివాసి సైడ్





కాలువలు పోసిన రెండవ రోజుకే రంధ్రాలు పడుతున్నాయని, గట్టిగా సిమెంట్ కాంక్రీటు ను కుదించడంలేదని ఇలా నాణ్యత లేకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు వాటర్ క్యూరింగ్ చేసిన సందర్భాలు ఒకటి రెండు తప్ప లేవని ఇలా అయితే మధ్యలోనే కూలిపోయే పరిస్థితి ఉందని కాంట్రాక్టర్ బిల్లు కాజేసే పనులు చేస్తున్నాడని ఇట్టి విషయాన్ని అధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టి కి తీసుకెళ్తామని ఆగ్రహం వ్యక్తం చేశాడు.

# చందానగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ





-సిద్ధార్థ హాస్పిటల్ సహకారంతో వైద్య సేవలు
-కట్ల చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో ఆరోగ్య సేవల పండుగ

రంగారెడ్డిజిల్లా,శేరిలింగంపల్లిఏప్రిల్ 19,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్‌లోని జవహర్ నగర్ శ్రీ శ్రీ శ్రీ లలిత పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. సిద్ధార్థ హాస్పిటల్ సహకారంతో, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ వి. జగదీశ్వర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ గుర్రపు రవీందర్ రావు, కోఆర్డినేటర్ రఘునాధన్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఎన్. సంజీవ్ రెడ్డి (లేబర్ సెల్ రాష్ట్ర నాయకుడు), వీరేందర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, జి. జనార్ధన్ రెడ్డి, వీరేశం గౌడ్, నర్సింగ్ రావు, శ్రీహరి, అయాజ్ ఖాన్ తదితరులు హాజరయ్యారు. యూత్ కాంగ్రెస్ నాయకులు గడే సాయి దిలీప్, దినేష్ రెడ్డి, బంటీ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకుడు చంద్ర మౌళి పాల్గొన్నారు. మహిళా కాంగ్రెస్ నాయకులు శాంత, కవిత, నజరీన్, పార్వతి, విజయలక్ష్మి కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. అదేవిధంగా సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు..

# మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు విజయవంతం

ఇల్లంతకుంట 19 ఏప్రిల్ తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్‌పేట మోడల్ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. 6వ తరగతి ప్రవేశానికి 100 విద్యార్థులు అప్లై చేసుకోగా మొత్తం 97 మంది విద్యార్థులు ఎంట్రెన్స్ పరీక్ష రాశారు. అలాగే మధ్యాహ్నం 7, 8, 9, 10 తరగతుల ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షకు 24 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.పరీక్షా కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను ఎస్సై సిరిసిల్ల అశోక్ పర్యవేక్షణలో పోలీసులు కట్టుదిట్టంగా నిర్వహించారు.



# వనదేవతల ఆలయ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19:



మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల పునర్నిర్మాణ అభివృద్ధి చివరి దశ పనులలో వేగం పెంచి, వనదేవతల ఆలయ ప్రాంగణాన్ని భక్తుల కోసం మహాద్భుతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఆదివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, అశ్వాపురం శాసనసభ్యులు జారే ఆదినారాయణలతో కలిసి దర్శించుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు మేడారం చేరుకొని, సమ్మక్క-సారలమ్మ వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మేడారం హరిత హోటల్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. చివరి దశలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని గూర్చి మంత్రులకు, ఎమ్మెల్యేలకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో, గుత్తేదారులతో చివరి దశ అభివృద్ధి పనులపై పలు అంశాలను చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం మంజూరైన అన్ని ప్రధాన ఆర్చీల పనులను వేగంగా పూర్తి చేయాలని, సారలమ్మ పూజారుల కోరిక మేరకు క్యూలైన్ పక్కనే ప్రత్యేకంగా సారలమ్మ ప్రధాన ఆర్చీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని ఎర్కొన్నారు. గుడికి సంబంధించిన రాతి నిర్మాణాలలో ఎక్కడా చిన్న ఖాళీలు కూడా లేకుండా అత్యంత పటిష్టంగా ఉండేలా చూడాలని, గద్దెల ప్రాంగణంలో ఎత్తు పల్లాలు లేకుండా ఫ్లోరింగ్ సరిచేయాలని, గద్దెల రైలింగ్, ఆలయ డ్రైనేజీలలో ఎక్కడ చుక్క నీరు నిలవకుండా చూడాలని, ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రధాన రహదారి డ్రైనేజీకి లింక్ చేసే పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రధాన రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తూ మొక్కలను నాటాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.వనదేవతల ప్రాంగణంలో భక్తులకు మెరుగైన సేవలందించేందుకు, నిర్వహణ కోసం మొత్తం అవసరమైన సిబ్బంది ప్రతిపాదనలను సిద్ధం చేయాలని తెలిపారు. అభివృద్ధి పనులలో ఫేజ్-2లో భాగంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి మల్లూరు దేవాలయాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులలో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేసి, వచ్చే భక్తులకు అన్ని సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు లోటుపాట్లు కలగకుండా ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించే విధంగా ఆలయ ప్రాంగణం ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి...... మీడియాతో మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణంలో మిగిలిన చివరి దశ పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక పూజారి కుటుంబానికి చెందిన బాలుడికి దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదం చాలా బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. ఈ సంఘటనపై వెంటనే స్థానిక మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని బాలుడికి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని, దానికి సంబంధించిన ప్రతి రూపాయి ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరించిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో బాలుడికి, బాలుడి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని, కాలుకు సంబంధించి మెరుగైన టెక్నాలజీ ద్వారా కృత్రిమ కాలును ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారని తెలిపారు. అనంతరం మండలం లోని నార్లపూర్ గ్రామంలో ఆవుల లక్ష్మి - రాజు దంపతులకు చెందిన ఇందిరమ్మ గృహం ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఏఎస్పీ మనన్ భట్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఏ పి ఓ వసంతరావు, ఆర్డీఓ వెంకటేష్, మేడారం సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల హుడా కాలనీ సమస్యలపై గంగాధర్ రెడ్డి స్పందన అభివృద్ధికి హామీ





-ప్రజలకు మౌలిక వసతులతో కూడిన ఆహ్లాదకర వాతావరణమే లక్ష్యం


రంగారెడ్డిజిల్లా,శేరిలింగంపల్లి,ఏప్రిల్19,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ వాసులు నిర్వహించిన సమావేశంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ వి. గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, సీసీ రోడ్ల నిర్మాణం మరియు మరమ్మత్తులు, అంతర్గత కనెక్టింగ్ రోడ్లు, మంచినీటి కనెక్షన్లు, విద్యుత్ సమస్యలు, హౌస్ ట్యాక్స్ సంబంధిత ఇబ్బందులు, అలాగే రాక్ గార్డెన్ పార్క్ అభివృద్ధి మరియు గార్బేజ్ ఎక్విప్‌మెంట్ తొలగింపు వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా కాలనీ పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ అంశాలపై స్పందించిన గంగాధర్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, మంచినీటి సదుపాయాలు, హౌస్ ట్యాక్స్ సమస్యల పరిష్కారం, పార్క్ అభివృద్ధి వంటి అంశాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు. యువత, పిల్లలకు ఉపయోగపడే విధంగా ఆధునిక సౌకర్యాలతో స్పోర్ట్స్ థీమ్ పార్క్ ఏర్పాటు పై దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలకు మౌలిక వసతుల కల్పనతో పాటు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే మా లక్ష్యం. గత ఐదేళ్లలో కోట్లాది రూపాయల నిధులతో గచ్చిబౌలి డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి సాధిస్తాం. ప్రజలే నా బలం-వారి సమస్యల పరిష్కారమే నా బాధ్యత" అని పేర్కొన్నారు. ఇక భవిష్యత్తులో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పక్కా ప్రణాళికతో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందించే దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రతి కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, కాలనీ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అజయ్ కుమార్, ట్రెజరర్ భార్గవ్, జాయింట్ ట్రెజరర్ కృష్ణమూర్తి, జాయింట్ సెక్రటరీ శ్రీధర్, సీతారామ్ బాబు, కోశాధికారి దొరబాబు, సీనియర్ నాయకులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# అమ్మ.. వన దుర్గమ్మ.. చల్లంగా చూడమ్మా

-వన దుర్గమ్మను దర్శించి తరించిన రించిన భక్తజనం..
-తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు
-మంజీరాలోపుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు
-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 19:(తెలంగాణ పత్రిక)



ఎటు చూసినా జనమే జనం.. అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం ఆలయం చుట్టూ పచ్చని చెట్లు గల గల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు మరికొందరు భక్తులు తలానీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

# సహారా బాధితుల ఆవేదన -డబ్బులు తిరిగి ఇప్పించాలని వేడుకోలు

ఇల్లంతకుంట 19 ఏప్రిల్ తెలంగాణ పత్రిక





ఇల్లంతకుంట మండలానికి చెందిన సహారా బాధితులు మాట్లాడుతూ సహారా సంస్థలో పెట్టుబడులు పెట్టిన అనేక మంది ప్రజలు తమ డబ్బులు తిరిగి రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలో సహారా బాధితుల సమస్యపై ముందుకు వచ్చిన చేరాల సుధాకర్ మాట్లాడుతూ, "ఒకరు కాదు, చాలా మంది గ్రామస్థులు సహారా సంస్థలో ఫిక్స్డ్ డిపాజిట్లు చేశారు" అని తెలిపారు.సుమారు లక్షల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టిన ప్రజలకు ప్రారంభంలో కొంతకాలం వడ్డీ చెల్లించిన సంస్థ, ఆ తర్వాత చెల్లింపులు నిలిపివేసిందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం అడిగినా ఎలాంటి స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని బాధితులు పేర్కొన్నారు.మండలంలో పెద్ద సంఖ్యలో బాధితులు ఉన్నారని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ప్రజల డబ్బులు తిరిగి ఇప్పించాలని వారు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఏగుల్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ విధులకు ఆటంకం కలిగించిన జేసురాజు పై చర్యలు తీసుకోవాలి

-సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్నందున పాఠశాల పర్మిషన్ రద్దు చేయాల
-డి టి ఎఫ్ జనగామ జిల్లా శాఖ

దేవరుప్పుల ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండల విద్యాశాఖ అధికారి జి. కళావతి పై దాడి చేసి సెల్ఫోన్ లాక్కొని బెదిరించిన బాల యేసు ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్) జనగామ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి. షరీఫ్, ఇప్ప రాంరెడ్డి డిమాండ్ చేశారు. దేవరుప్పుల మండల కేంద్రంలో ఆదివారం పాఠశాలలు నడుస్తున్నట్లు తెలుసుకున్న మండల విద్యాశాఖాధికారి జి.కళావతి బాలయేసు ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలను సందర్శించి తరగతులు నిర్వహించబడుతున్న విషయాన్ని వెరిఫై చేసుకుంటున్న సమయంలో పాఠశాల కరస్పాండెంట్ జేసు రాజు దుర్భాషలాడుతూ, సెల్ఫోన్ లాక్కొని బెదిరించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎంఈఓ తో వచ్చిన సిఆర్పి ఫోన్ కూడా లాక్కొని బెదిరించారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో పాఠశాలను నడపడమే కాకుండా, మండల విద్యా శాఖాధి కారి విధులకు ఆటంకం కలిగించిన బాలయేసు పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసు రాజుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పాఠశాల పర్మిషన్ రద్దుచేయాలని కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 19:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆదివారం 2014, 15 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సుమారు 11 సంవత్సరాల తర్వాత విద్యార్థులంతా కలిసి ఆటపాటలతో ఆహ్లాదకర వాతావరణంలో గడిపి తమ అనుభూతులను పంచుకున్నారు, ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్, సూర్య కల, అంజగౌడ్,భట్టు నాగరాజు, రాజ్ కుమార్, బాలకిషన్, శ్రీధర్ రెడ్డి, పద్మ సుహాసిని, రజిత, కవిత,శాలిని, దర్శన్, అశోక్, శశికుమార్, వెంకటేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు విష్ణు, అక్షయ్, అభిలాష్,రాజు, పృథ్వీ, రమ్య, శృతి, శ్వేత, శ్రీవిద్య తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కొదురుపాకలో అభివృద్ధి పనులకు శ్రీకారం

-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. మంచినీటి సమస్య పరిష్కారానికి కొదురుపాక పాత రోడ్డులో ఉన్న బావి నుండి పెద్ద ట్యాంకు వరకు పైపులైన్ నిర్మాణ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు.అలాగే గ్రామంలో అంగన్వాడి-4 భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా వారసంత (వారాంతపు మార్కెట్) పనుల కోసం కూడా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# ధాన్యం కళ్ళంలోనే వడదెబ్బతో రైతు మృతి

కామారెడ్డి ,ఏప్రిల్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో యువ రైతు చాకలి మల్లయ్య వరుసగా మూడు రోజులు వడ్ల కుప్ప వద్ద కాపలిగా ఉంటున్నాడు వడ్లను ఆరబోసి ఎండ దెబ్బకు గురై గురై ఉదయం 10 గంటలకు వడ్లకు పోవద్దని కుప్పకూలి పోయాడు. వడ్లు నేర్పుతో ఒక్కసారి కింద పడిపోయి మృతి చెందాడని అక్కడ ఉన్న రైతులు తెలిపారు. కాగా రైతులెవ్వరు 10 గంటల తర్వాత ఇందులోనే ఉండాలని బయటకు వెళ్ళవద్దని గ్రామ సర్పంచ్ కుషన్ శేఖర్ సూచించారు.

## వేములవాడలో అక్షయ తృతీయ సందర్భంగా సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం -- వాటర్ బాటిల్ పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, తెలంగాణ పత్రిక





అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయ ఆవరణలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశేష సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా భక్తులకు, యాచకులకు అన్నప్రసాదం మరియు వాటర్ బాటిల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబురావు మాట్లాడుతూ, అక్షయ తృతీయ వంటి పవిత్ర దినాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. భక్తుల సహకారంతో యాచకులకు అన్నప్రసాదం, వాటర్ బాటిల్ అందించడం తమ ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. ట్రస్ట్ సభ్యురాలు రోహిణి కూడా ఈ కార్యక్రమానికి తమ సహకారం అందించి, సేవా కార్యక్రమాల్లో మరింతగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజానికి సేవ చేయాలనే సంకల్పాన్ని ట్రస్ట్ సభ్యులు వ్యక్తం చేశారు.ఈ సేవా కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, బోడిగే దేవరాజు, నందగిరి సత్యం గౌడ్ ,గొంటీ నవీన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది.

## కొండ పోచమ్మ ఆలయానికి సీసీ రోడ్డు, విద్యుత్ లైన్ ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో కొండ పోచమ్మ ఆలయానికి నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు మరియు విద్యుత్ లైన్‌ను చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం ఆయన ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ జాటోతు యాకుబ్ నాయక్ ను పరామర్శించిన డాక్టర్ కత్తి స్వామి గౌడ్ &మేర్గు నారాయణ



నర్సంపేట/చెన్నారావుపేట/ ఏప్రిల్ 19 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన, జాటోతు యాకుబ్ నాయక్ , తండ్రి హార్జ నాయక్, ఇటీవల అనారోగ్య రీత్యా బాగు లేనందున మరణించారు , మరణించిన వారి కుటుంబ సభ్యులకి, మనోధర్యాన్ని ఇచ్చి, పరామర్శించిన డాక్టర్ కత్తి స్వామి గౌడ్, మేర్గు నారాయణ.

# చిన్ననాటి స్నేహబంధం మానవత్వానికి నిదర్శనం

-సురేష్ కుటుంబానికి అండగా చిన్ననాటి స్నేహితులు
-కుటుంబానికి రూ.1,50,000 ఆర్థిక సహాయం అందించారు

భిక్కనూరు ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)






మండల కేంద్రంలో హృదయాన్ని హత్తుకునే మానవత్వ ఘటన చోటుచేసుకుంది.నెల15 వ తేదీనా అనారోగ్యంతో మృతి చెందిన ఈరబత్తిని సురేష్ కుటుంబానికి,అతని చిన్ననాటి మిత్రులు అండగా నిలిచి నిజమైన స్నేహం అంటే ఏమిటో చాటిచెప్పారు. సురేష్ ఆకస్మిక మరణంతో భార్య,ఇద్దరు చిన్న కుమారులు ఆర్థికంగా, భావోద్వేగంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో, అతని మిత్రబృందం ముందుకు వచ్చి బాధ్యత తీసుకోవడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. సురేష్ 2000--2001 సంవత్సరంలో పదో తరగతి చదివిన బ్యాచ్‌కు చెందిన మిత్రులు, సంవత్సరాలు గడిచినా తమస్నేహాన్ని మరువకుండా నిలబెట్టుకున్నారు. తమ మిత్రుడి కుటుంబం కష్టాల్లో ఉందని తెలుసుకున్న వెంటనే, అందరూ ఒక్కటై సహాయం చేయాలని నిర్ణయించారు. తమవంతుగా ఆర్థిక సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరు తోచినంతగా విరాళాలు సమీకరించి మొత్తం రూ.1,50,000 సేకరించారు. ఆమొత్తాన్ని సురేష్ ఇద్దరు కుమారుల పేరుపై ఫిక్స్ డిపాజిట్‌గా ఉంచి,వారి భవిష్యత్తుకు భరోసా కల్పించారు. ఇదే కాకుండా, ఈమిత్రబృందంలో సభ్యుడైన విజయ్ భాస్కర్ మరో గొప్ప నిర్ణయం తీసుకుని అందరి మనసులు గెలుచుకున్నారు. సురేష్ పిల్లలకు పదో తరగతి వరకు ఉచితంగా విద్య అందించేందుకు ఆయన ముందుకు రావడం విశేషం. ఈచర్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంతో పాటు, సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందిస్తోంది. మిత్రులు మాట్లాడుతూ,"సురేష్ మా చిన్ననాటి మిత్రుడు. అతనితో గడిపిన జ్ఞాపకాలు మాకు చాలా విలువైనవి. అతన్ని తిరిగి తీసుకురాలేము కానీ అతని కుటుంబం ఒంటరిగా అనిపించకుండా ఉండే బాధ్యత మా అందరిదీ. కష్టకాలంలో తోడు నిలబడటమే నిజమైన స్నేహం" అని భావోద్వేగంగా తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఈమిత్రబృందం చేసిన సేవలను ప్రశంసిస్తూ,"ఇప్పటి కాలంలో స్నేహం మాటల్లో మాత్రమే కనిపిస్తుంది. కానీ ఈయువకులు చూపించిన సహకారం నిజమైన స్నేహానికి ప్రతీక.ఇలాంటి సంఘటనలు సమాజంలో మానవత్వాన్ని పెంచుతాయి" అని అభిప్రాయం వ్యక్తం చేశారు. సాధారణంగా కష్టాలు ప్రతి ఒక్కరి జీవితంలో వస్తాయి, స్నేహితులు కూడా అందరికీ ఉంటారు. కానీ కష్టసమయంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలబడటం చాలా అరుదు. భిక్కనూరులో ఈ మిత్రబృందం చూపించిన చొరవ ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. సమాజంలో ఇలాంటి సంఘటనలు మరింత పెరగాలి, మనుషుల మధ్య బంధాలు మరింత బలపడాలి అనే ఆశతో స్థానికులు ఈ మిత్రబృందానికి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ ఘటన మరోసారి నిరూపించింది -నిజమైన స్నేహం కాలంతో తగ్గదు, కష్టకాలంలో మరింత బలపడుతుంది.

# అకాల రాళ్ల వర్షంతో దెబ్బతిన్న మామిడి తోటలు వరిధాన్యం








భిక్కనూరు ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలో వడగళ్ల వాన బీభత్సం–మామిడి తోటల రైతులకు తీవ్రనష్టం భిక్కనూరు మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారి భారీవర్షం ఈదురుగాలి వడగళ్లవాన కురిసింది. ఎండల తీవ్రత మధ్య అకస్మాత్తుగా వచ్చిన ఈవర్షం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఈవడగళ్ల వాన రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ముఖ్యంగా మామిడి పంటకు భారీ దెబ్బతగిలింది.ఇప్పటికే కోతకు సిద్ధంగా ఉన్న మామిడి తోటల్లో వడగళ్ల కారణంగా మామిడికాయలు, పండ్లు నేలకూలి దెబ్బతిన్నాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే మామిడి దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశముందని వారు చెబుతున్నారు. అదేవిధంగా, ముందుగా కోసిన వరిధాన్యాన్ని రోడ్ల పైన ఆరబెట్టుకున్న ఈసాయంత్రానికి కురిసిన వానకు తడిసి ముద్దయిన వరిధాన్యం తో రైతుల పాలిట శాపంగా మారింది,కోతకు సిద్ధంగా ఉన్న వరిధాన్యం కూడా వర్షానికి తడిసి నష్టపోయింది. పొలాల్లో నీరు నిల్వఉండటం వల్ల వరిపంట పూర్తిగా పాడయ్యే పరిస్థితి నెలకొంది. అనిరైతులు తమ కష్టానికి ఫలితం లేకుండా పోతుందనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభావిత రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటూ, తక్షణ సాయం అందించాలని కోరుతున్నారు. వరిపంట నష్టాన్ని అంచనావేసి పరిహారం ప్రకటించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి రైతులకు అండగా నిలవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రతి గ్రామాన రెడ్డి మహిళ పరపతి సంఘాలు నిర్మించాలి

-13వ వార్షికోత్సవం లో అధ్యక్షులు మోట్ల లావణ్య జోగి రెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 19 తెలంగాణ పత్రిక





రెడ్డి మహిళా పరపతి సంఘం 13వ వార్షికోత్సవం రెడ్డిమహిళా చైతన్యం పొదుపు అధ్యక్షులు మొట్ల లావణ్య జోగి రెడ్డి స్థానిక నర్సంపేట పట్టణముందు రెడ్డి శుభకార్య వేదిక ఎందు రెడ్డి మహిళా పరపతి సంఘం అధ్యక్షులు మోట్ల లావణ్య ఆధ్వర్యంలో 13వ వార్షికోత్సవం ఏర్పాటు చేయగా 298 సభ్యులతో కొనసాగుతున్న సంఘంలో సభ్యుల లావాదేవీలు సలహాలు అతిధుల ముఖ్య సూచనలతో విజయవంతంగా వార్షికోత్సవం చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి కంది గోపాల్ రెడ్డి ఎర్ర యాకుబ్ రెడ్డి 09వ వార్డు కౌన్సిలర్ రాయుడు కీర్తన రెడ్డి కాసర్ల జయప్రదం నల్ల భారతి ఎర్ర ఊర్మిళ దేవి అంద్రా వనజ రెడ్డి లు మాట్లాడుతూ రెడ్డి మహిళా పొదుపు మార్గంలో ఎంతో ఎత్తయిన చైతన్యంతో ముందుకు సాగుతూ పురుషుల సంఘాలకు ఆదర్శం కావడం గొప్పగా అభినందిస్తూ పొదుపు అభివృద్ధి మార్గంలో రాజకీయపరంగా సంఘాల పరంగా మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. అధ్యక్షులు మొట్ల లావణ్య మాట్లాడుతూ 31 మార్చి 2026 వరకు సంఘంలో పొదుపులు నిలువ అభివృద్ధి కార్యక్రమాలు తెలుపుతూ సభ్యులు పొదుపులో అప్పులు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడుతున్న సభ్యులందరినీ అభినందిస్తూ సంఘ అభివృద్ధిలో పట్టుకొమ్మలు సభ్యులే నిదర్శనం అంటూ కార్యాలయ భవన నిర్మాణానికి సహకరిస్తున్నా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి అభినందనలు తెలుపుతూ సభ్యులను సమయపాలన పాటించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు అధ్యక్షులు మోట్ల లావణ్య కార్యదర్శి మూతి అరుణాదేవి కోశాధికారి దాసరి జ్యోతి పాలకవర్గం సభ్యులు బుర్ర నర్మదామోతే నీరజ పొగళ్ల వాణి గంట మంజుల గంట గీత చల్లా శోభ రాణి పెద్ద హైమావతి అడ్డూరి సరోజన గుర్రం శ్రీలత గోపు అరుణ గణకురాలుబీరం జ్యోతి సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమకారుడు పుట్టపాక కుమార స్వామి మృతి

-తీవ్ర సంతాపన్ని వ్యక్తంచేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 19 తెలంగాణ పత్రిక



నర్సంపేట మున్సిపాలిటీ సర్వపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు మాజీ గ్రంథాల సంస్థ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి. ఆదివారం గుండెపోటుతో అకాల మరణం చెందడం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటుని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పనిచేశారని కొనియాడారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమించారు వారి సేవలు ఎప్పటికీ మరువలేనివిగా తెలిపారు. వారి మరణం పట్ల వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ భవిష్యత్తులో వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# 11 సంవత్సరాల పంచాయతీ రాజి కుదిర్చిన కుల పెద్దలు

-పరిష్కరించిన కందికొండ కుమార్ ను అభినందించిన ముదిరాజ్ కులస్తులు

నర్సంపేట ఏప్రిల్ 19 తెలంగాణ పత్రిక

దాదాపు 11సంవరాల క్రితం దామెర చెరువు లో చేపలు చనిపోయిన సంఘటన గురించి ఈ రోజు సర్వపురం లో ముదిరాజ్ సంగ ఆవరణలో సర్వపుర గ్రామ పెద్దలు ప్రజలు ముదిరాజ్ కులపెద్దల సమక్షంలో మాట్లాడుకోవటం జరిగింది ఈ సంఘటనలో కందికొండ కుమార్ ఆకులపల్లి రమేష్ ల మీదా కేసుపెట్టటం. ఆ కేసు కోర్టులో నిర్దోషిగా కొట్టివేయటం ఆ తరువాత కందికొండ కుమార్ పరువునష్టం దావా వేయటం కోర్టునుండి సంగ పెద్ద మనుషులకు నోటీస్ లు జారీచేయటం ఈ పరిణామాలకు సంగ పెద్ద మనుషులు కందికొండ కుమార్ దగ్గరకు మధ్యవర్తులను రాజీకి పంపియటం దానికి కుమార్ స్పందించి గ్రామంలో గ్రామస్థుల సమక్షంలో మాట్లాడుకుందామనే ఒప్పందంలో భాగంగా ఈ రోజు కూర్చోవటం జరిగింది కేసు పూర్వపరాల గురించి కోర్టు నిర్దోషిగా ప్రకటించిన కందికొండ కుమార్ మాట్లాడుతూ నన్ను అకారణంగా కేసులో ఇరికించి నోరులేని జీవాలను చేపలను విషం కలిపి చంపాడని అపవాదు నాపై మోపి నేరం చెయ్యని నన్ను నా కుటుంబాన్ని మానసికంగా శారీరకంగా ఆర్థికంగా సామాజికంగా నన్ను నా కుటుంబాన్ని ఏవిధంగా ఇబ్బందులకు గురయ్యాడో భావోద్వేగంగా చెప్పటం జరిగింది దీనికి గ్రామస్థుల



పక్షాన ముదిరాజ్ సంఘం పక్షాన స్పందించిన. సంగ పెద్దలు ఎర్రబెల్లి మల్లయ్య మరియు ఏమ స్వామి లు మాట్లాడుతూ కందికొండ కుమార్ పై తప్పుడు కేసు పెట్టీ ఇబ్బంది పెట్టటం కొంతమంది కావాలని మమ్ముల తప్పుతోవ పట్టించినందుకు మా వైపు తప్పు జరిగిందని అందుకు కుమార్ కు పెద్ద ఎత్తున నష్టం కలిగించామని దానికి కుమార్ పెద్ద మనసుతో అర్థం చేసుకొని గ్రామంలో అన్నదమ్ముల్లా కలిసిందామని అన్నారు దీనికి స్పందించిన కందికొండ కుమార్ మాట్లాడుతూ నేను ఎక్కడున్నా పుట్టి పెరిగిన సర్వపురాన్ని మరువని గ్రామ ప్రజల సంగపెద్దల కోరిక మేరకు నేను కేసు వెనుకకు తీసుకుంటానని గ్రామంలో గతంలో లాగా విభజించి పాలించూ అనే రీతిలో తమ పబ్బం గడుపుకోవాలనుకునే వాళ్ళ పని పట్టి భవిష్యత్లో ఇలాంటి వాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామంలో అన్నదమ్ముల్లా ఒకరికొకరు బాధలు పంచుకొని జీవిద్దామని కుమార్ అన్నారు ఇందులో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని కందికొండ కుమార్ ను సున్నిత సమస్యను సానుకూలతతో పరిష్కారానికి సహకరించిన కుమార్ ను గ్రామస్థులు అభినందించారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా





-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, తెలంగాణ పత్రిక

రాష్ట్రంలోనే చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరెం లో శ్రీ కొండ పోచమ్మ తల్లి ఆలయానికి రూ.50 లక్షలతో వేసిన సీసీ రోడ్డు ను ప్రారంభించారు. పోచమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గా గెలవాలని మొక్కానని, పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో తాను గెలిచానని అన్నారు. అప్పుడు ఇచ్చిన హామీ మేరకు తాను ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నానని, ఇంకా ఏం పని కావాలన్న తాను చేస్తానని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్ లు అందజేశారు. పలువురు ఆయా సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. అంతకుముందు కొదురుపాకలో బల్క్ మిల్క్, అంగన్వాడీ భవనాలకు, బస్ స్టాండ్, పైప్ లైన్ నిర్మాణానికి, వారసంత పనులకు భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవి ఎండల్లో చలివేంద్రం - మజ్జిగ పంపిణీ సేవలు అభినందనీయం






-బిజెపి సీనియర్ నాయకులు ఆవుల లక్ష్మణ్ రెడ్డి, జనగామ లక్ష్మణ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, తెలంగాణ పత్రిక

వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చాలన్న మంచి ఉద్దేశంతో బిజెపి సీనియర్ నాయకులు ఆవుల లక్ష్మణ్ రెడ్డి,జనగామ లక్ష్మణ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం అభినందనీయమని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మాన్వాడ, కొత్తపేటకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు ఆవుల లక్ష్మణ్ రెడ్డి,జనగామ లక్ష్మణ్ పేర్కొన్నారు.తనకు ఉన్నంతలో సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని పేదవారికి సహాయం చేయాలన్న దృక్పథంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శమని ఆయన అన్నారు. అలాగే బీజేపీ నాయకులు ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందించడం, కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందంజలో ఉన్నారని తెలిపారు.ఈ సందర్భంగా కొత్తకోట-మాన్వాడ గ్రామాల్లో ప్రజలకు చల్లటి నీరు, సల్లపానీయం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆవుల లక్ష్మణ్ రెడ్డి, జనగామ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ఈ సేవా కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేశారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీ బిఆర్ఎస్ కౌన్సిలర్ల ను సన్మానించిన మాజీ మంత్రి హరీష్ రావు





-బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు..

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 19:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన 14మంది కౌన్సిలర్లను హాలియాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన విజేతలకు శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మిర్యాలగూడ మున్సిపాలిటీ అభివృద్ధిలో కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రతి కౌన్సిలర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పార్టీ శ్రేణుల సమన్వయంతో, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంతో కౌన్సిలర్లలో నూతన ఉత్సాహం నింపినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని హరీష్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు విజేతలు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది ఒకరి మృతి

ముధోల్: 19ఏప్రిల్(తెలంగాణ పత్రిక)



మద్యానికి బానిసై, జీవితంపై విరక్తి చెంది ఒకరు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన ముధోల్ లో చోటుచేసుకుంది. ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపిన వివరాలు ప్రకారం.. మండల కేంద్రంలోని కాల్వ గల్లి కి చెందిన రాందాస్ (45) అనే వ్యక్తి ఇంట్లో ఉరేసుకొని మృతి చెందారన్నారు. శనివారం రాత్రి కుటుంబ సభ్యులు బెడ్ రూమ్ లో పడుకున్నారు. పక్క గదిలో రాందాస్ మద్యం మత్తులో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకున్నాడు. ఉదయం భార్య తలుపులు తీసి చూసేసరికి రాందాస్ ఉరివేసుకొన్న విషయాన్ని సోదరునికి ఫోన్ ద్వారా తెలియజేసిందని తెలిపారు .దీంతో భార్య కరగిరి మానీకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# మొహమ్మద్ ఘాజీకి తెలంగాణ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యునిగా నియామకం

- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి కృతజ్ఞతలు తెలిపిన మహమ్మద్ ఘాజీ



కామారెడ్డి, ఏప్రిల్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యునిగా కామారెడ్డికి చెందిన మొహమ్మద్ ఘాజీ నియామకం. తెలంగాణ ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించేందుకు సహకరించిన షబ్బీర్ అలీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశం తనకు గొప్ప బాధ్యతగా భావిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ ఘాజీని అభినందిస్తూ, ఆయనకు ఆశీస్సులు అందించారు. తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేణి సందీప్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తాం

-బీఆర్ఎస్ నాయకులు బీమా శ్రీధర్
-ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



కొత్తగూడెం: ఆర్ సి ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు చిత్తశుద్ధితో ముందుకు వెళ్లడంతో పాటు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర నాయకత్వంలో పనిచేస్తామని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం కొత్తగూడెం భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమా శ్రీధర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో అన్ని రంగాలు అభివృద్ధిలో ముందున్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒకటి కూడా సక్రమంగా అమలు చేయలేని పరిస్థితి ఉందన్నారు. కెసిఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులకు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని స్పష్టం చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, కార్పొరేటర్ భీమా శ్రీవల్లి, కార్పొరేటర్ సాగర్, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, గోపి గౌడ్, ఎండీ ఫిరోజ్, వరుణ్, కాసుల కిరణ్, సురేష్, రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ బాధవత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు బండారి రుక్మేందర్, అంబుల వేణు, విజయ్, బీఆర్ ఎస్ నాయకులు వేమూరి శివ, మాదాసు పద్మ, సునీత, జూలూరి రాజేష్, పాషా, సర్పంచ్ శ్రీకాంత్, బలరాం, బొండుగుల శ్రీధర్, హైమాత్, కన్నీ, రజనీకాంత్, బత్తుల శ్రీను, సచిన్, కరాటే శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కల్లూరి నర్సింలు

**– నియామకపత్రం అందించిన డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక):**



సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కిష్టాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి నర్సింలును నిమిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్షారెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. గతంలో ఉన్న మండల అధ్యక్షుడు పార్టీ మారడం వల్ల ఖాళీగా ఉండటంతో పార్టీ కార్యకలాపాలకు ఇబ్బంది అవుతున్నందున... టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు వివరించగా... టీపీసీసీ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడుగా నర్సింలును నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా నూతనంగా నియకమైన నర్సింలు మాట్లాడుతూ నా నియామకనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నిర్విరామంగా కృషిచేస్తా అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుకోసం పనిచేస్తానని ధీమా వ్యక్తంచేశారు.

## ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జనగణన చేయాలి

**–జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి**



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, తెలంగాణ పత్రిక**

జనగణన – 2027 ను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి సూచించారు.జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీ, గంభీరావుపేట, తంగళ్ళపల్లి, కోనరావుపేట, వేములవాడ రూరల్ మండలంలో ఆదివారం శిక్షణను మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. వేసవి నేపథ్యంలో ఛార్జ్ అధికారులు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో శిక్షణకు హాజరయ్యే వారికి భోజనం, ఇతర వసతులు సరైన విధంగా కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.శిక్షణ కేంద్రాలను జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పరిశీలించారు.మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికారులు తెలిపారు.శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు.శిక్షణలో జన గణన జిల్లా ఇంచార్జి తిరుపతి, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ముట్టడికి సిద్ధమైన సర్పంచ్ లు

**కామారెడ్డి ,ఏప్రిల్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా అర్గొండ గ్రామానికి చెందిన భాస్కర్ అతని భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందని ఐదేళ్ల కుమారుడిని హత్య చేసిన ఘటన తెలిసిందే. బాధితుల పక్షాన సర్పంచ్ కామారెడ్డి పోలీస్ స్టేషన్ కి వెళ్లడంతో పోలీసులు ప్రవర్తించిన తీరు పై తీవ్ర అసహనానికి గురై రాజంపేట మండలానికి చెందిన సర్పంచ్ లు అందరూ కలిసి సర్పంచ్ పై పోలీసులు దాడి చేయడంతో అవమానికి గురైన తోటి సర్పంచ్ లు సంబంధిత పోలీస్ స్టేషన్ ను ముట్టించేందుకు సిద్ధమయ్యారు. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి సంబంధిత సీఐతో పాటు కానిస్టేబుళ్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహిస్తామని సర్పంచ్ లతో పాటు బాధిత కుటుంబీకులు కామరెడ్డి పట్టణానికి చేరుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు అలెర్ట్ అయ్యారు. దీంతో అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు బాధిత సర్పంచ్ తో పాటు సర్పంచులు, బాధితులను తన ఇంటికి పిలిపించుకొని మాట్లాడారు. దీంతో ఒక్కరోజుకు ఆందోళన విరమిస్తున్నామని ఎట్టి పరిస్థితుల్లో బాధిత పోలీసులను వదిలే ప్రసక్తే లేదని సర్పంచులు మొండికేశారు. బాధిత పోలీసులపై జిల్లా ఎస్పీతోపాటు డీజీపీని కూడా నేరుగా కలిసి వినతి పత్రాలు అందజేసి వారిపై చర్యలకు డిమాండ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ అంటే ప్రజలందరితో పోలీసులు పెండ్లిగా వ్యవహరించాల్సి ఉండగా వాటన్నిటి పక్కన పెట్టి ఓ ప్రజా ప్రతినిధి చెప్పినట్లు వ్యవహరిస్తున్నారని పోలీసులు పై అనుమానాలు వ్యక్తం చేస్తుంది

# భిక్కనూరు పంచాయతీ లెక్కల్లో "సంత"గందరగోళం

**–సమాచార హక్కు చట్టానికి పాతర!**

**భిక్కనూరు ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**





పారదర్శకతకు నిదర్శనం కావాల్సిన పంచాయతీ పాలనలో ప్రశ్నలకు తావులేకుండా పోతోంది. మండల కేంద్రమైన భిక్కనూరులో గ్రామపంచాయతీకి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న వారాంతపు సంత,రోజువారీ సంత,వారంతపు మార్కెట్ వేలం పాటల వివరాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. సమాచార హక్కు చట్టం కింద వివరాలు అడిగినా అధికారులు సమాధానం దాటవేయడంపై స్థానికుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అడిగితే భయం ఎందుకు? భిక్కనూరు మండల కేంద్రంలో జరిగే వారాంతపు సంతద్వారా పంచాయతీకి ఏటా లక్షల రూపాయల ఆదాయం సమకూరుతుంది. అయితే, ఈఆదాయం ఏమేరకు వస్తోంది? వేలం పాటలు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా? వచ్చిన సొమ్మును గ్రామ అభివృద్ధికి ఏ విధంగా ఖర్చు చేస్తున్నారు? అనే వివరాలను తెలుసుకునేందుకు సామాజిక కార్యకర్త ఆర్.టి.ఐ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. కానీ,నిర్ణీత గడువు ముగిసినా అధికారులు సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేయడం వెనుక ఆంతర్యమేమిటన్నది మింగుడు పడని ప్రశ్న. లెక్కలన్నీ భద్రమేనా? గ్రామ పంచాయతీ రికార్డుల్లో ఉండాల్సిన ఆదాయ వ్యయాల పట్టికలో లోపాలు ఉన్నాయా? లేక వసూలవుతున్న సొమ్ముకు, రికార్డుల్లో చూపుతున్న దానికి పొంతన లేదా? అన్న అనుమానాలు బలపడుతున్నాయి. "సమాచారం ఇవ్వడం అధికారుల బాధ్యత, తెలుసుకోవడం ప్రజల హక్కు" అనే ప్రాథమిక సూత్రం ఇక్కడ అమలు కాకపోవడం విచారకరం. అధికారులు సమాచారం ఇవ్వకుండా దాటవేయడం చూస్తుంటే, లోపల ఏదో జరుగుతోందన్న అనుమానాలకు బలం చేకూరుస్తోంది.?పారదర్శకత ఎక్కడ?: డిజిటల్ యుగంలో ప్రతి పైసా లెక్క ఆన్‌లైన్‌లో ఉండాలి. కానీ భిక్కనూరులో సంత ఆదాయం వివరాలు అడిగితే ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారు? అధికారుల మౌనం దేనికి సంకేతం ఆర్.టి.ఐ దరఖాస్తులను పట్టించుకోని అధికారులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైందా? అనే అనుమానం బలపడక మానదు. మరి ముఖ్యంగా నిధుల మళ్లింపు జరిగిందా పన్ను విధింపులో పారదర్శకత లోపించిందా? సంత ద్వారా వచ్చే ఆదాయం నేరుగా పంచాయతీ ఖజానాకే చేరుతోందా? లేక దారి మళ్లుతోందా అనే అనుమానశీ రాక మానదు.?గ్రామసభలో నిలదీసేందుకు యువత సిద్ధం.. ?అధికారులు కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్న నేపథ్యంలో సామజిక కార్యకర్తలు ఇప్పుడు మరో అడుగు ముందుకు వేస్తున్నారు. త్వరలో జరగబోయే గ్రామసభ వేదికగా అధికారులను, ప్రజాప్రతినిధులను బహిరంగంగా నిలదీసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రికార్డులు బయటపెట్టే వరకు పోరాటం ఆపేది లేదని వారు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, భిక్కనూరు గ్రామ పంచాయతీ ఆదాయం వివరాలను బహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజాధనంపై ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన బాధ్యత అధికారులదే.

# నేటి సమాజంలో అంతరించిపోతున్న అనుబంధాలు

**–బొద్దుల రామచంద్రం**

**కామారెడ్డి,ఏప్రిల్19,(తెలంగాణపత్రిక జిల్లా)**

భారతీయ సంస్కృతి లో సంప్రదాయాలు విలువలతో కూడుకున్న కుటుంబమే పునాది.అలనాటి సమాజం లో కుటుంబాలు కలిసికట్టుగ వుండేవి.తల్లి, తండ్రి, మామ, అత్త ,కొడుకులు, కోడాండ్లు, అల్లుండ్లు, మేనత్త, మేనమామ,ఇంకా ఎందరో ఒకే కుటుంబ లో కలసి ఉన్నారు . దూరపు చుట్టాలు మిత్రులు కూడా అందరు కలసి పండుగలు పబ్బాలు జరుపుకొనేవారు. నాటి జీవన విధానం ప్రకృతి వ్యవసాయం, కులవృత్తులు ముఖ్యంగా వారి జీవన విధానం, వస్తువులు ఇచ్చి పుచ్చికునే పద్దతి .కూరగాయలు పండ్లు ఫలాలు పండించేవారు, పాడి పంటలు నిండుగా ఉండేను. పశు సంపత్తి అభివృద్ధి చెందెను.అతిథి దేవోభవ అని గౌరవించే వారు.ఇంటికి పెద్దలు భాద్యతలతో మెదిలేవాళ్ళు, కట్టుభాట్లు ప్రేమలు, అప్యాయతలు మరియు ఆర్థిక సౌలభ్యం. ధనదాన్య వనరులను సద్వినియోగం చేసుకునేవారు. పెళ్లిళ్లు దగ్గరి సంబందాలు చేసుకునే వారు. కష్టసుఖాలు కలిసి పంచుకునేవారు. ముసలివాళ్ళు, వయసు వాళ్ళు , పిల్లల తో అందరు ఎంతో ప్రేమగా వుచ్చాహంగా వుండేవారు.నమ్మకాలు ఆచార వ్యవహారాలు , దేవుళ్లు, పండుగలను అందరూ కలిసి రకరకాల పిండి వంటలతో జరుపుకునే వాళ్లు, కులవృత్తులు సాంస్కృతిక జీవనం సాగించేవారు, వుమ్మడి కుటుంబాలు వుండేవి,డబ్బు సమస్యలు వున్నా ఐక్యంగా వుండేవారు,సమస్యలు వున్న పెద్దలు సమన్వయంగా సాదించేవారు.ఇంటికి వచ్చే కొత్త అల్లుడు గాని కోడలు గాని ఉమ్మడి కుటుంబంలో అందరితో సరదాగా కలిసిపోయేవారు. కుటుంబాలు పరువు మర్యాదలతో గడిచేవి గ్రామాలు పిల్ల పాపలతో ప్రేమ బంధాలతో పెద్దల భాద్యతలతో ఆనందమయ జీవితాలు గడిపారు. వుమ్మడి కుటుంబాలు దేవాలయాల్లాగా వుండేవి.పిల్లలు ఎన్నోఆటలతో పాటలతో అల్లరిగా కలసికట్టుగా ఆడుకునేవారు ,చేడుగుడు, తాడు బొంగరం , పతంగులు సంక్రాంతికి, తొక్కుడుబిళ్ళ, దాగుడుమూతలు, తాడు లాగడము కుస్తీలు ఖోఖో గిల్లిదండ ఈత 7రాళ్ళ ఆట చదరంగం, గిల్లిధండ,తోపుడు బిళ్ళ గవ్వల ఆట అస్త చెమ్మా వామన గుంతాలి వైకుంతపాలీ ॥ కప్పతల్లి ఆట ,పులిజుధం ,నేలాబండ ,వీధినాటకాలు,తోలు బొమ్మలాట బుర్రకథలు సర్కారు బడుల్లో విద్యాబోధన, క్రమశిక్షణ తప్పితే దెబ్బలు,ఇంట్లోను బడిలోను తప్పకపోవును. ఆనాటి ఆటలు.శరీరానికి వ్యాయామము కలిగిన్చేవి. ఆరోగ్యాన్ని ఇచ్చైది, పండగలు పంటల పద్దతులు జానపద కళలు పూర్వికుల జీవన శైలి సముహికసహకారం అన్యోన్నత ఒకరికియొకరు సహకరించడం వారి జీవన శైలి ఆప్యాయతకు అనురాగానికి ఆనందానికి పల్లెలే పట్టుగొమ్మలు. మకర సంక్రాంతి పండుగకు ధన్యారాసులు ఇల్లు చేరును. పిండి వంటలతో రైతున్నల సంబురాలు, ముగ్గుల ముంగిళ్ళు గంగిరెద్దుల విన్యాసాలు ,హరిదాసుల పాటలు ప్రకృతిలో మమేకమయ్యే జీవనశైలి సంతోషాలు నిండుగా వుండేవి, గ్రామాలు శాంతోషాలు వెళ్ళివిరిసేవి. పల్లెటూర్లే పట్టుకొమ్మలుగా ఉండేవి. తాటి ఈత కల్లు తాగుతూ వనభోజనాలు ఎందరో బంధువులు కలిసి చేసుకునేవారు. నేడు కుటుంబం సమాజం నేడు స్వేచ్ఛగా బ్రతకాలని పల్లెల నుండి పట్టనాలకు వలస వెళ్ళుతున్నారు .బ్రతుకుతెరువు, ఉద్యోగాలు, ధన సంపాదన,విద్యార్జనం కోసం పట్టణాలలో జీవితం సాగిస్తున్నారు. ఆధునిక జీవనంలో పట్టణ విలాసం, సౌకర్యవంతమైన సౌలభ్యం కొరకు గ్రామాలు వదిలి పోతున్నారు .కావాల్సిన సౌకార్యాలు పట్టణాలలో విరివిగా లబ్యమౌతుంది. ఎన్నో అంతస్తుల మేడలు మిద్దెలు , పట్నవాసం సంస్కృతి. డబ్బుకోసం పరుగులు పెట్టే ఇంటి పెద్దలు, భాద్యతలు మరచిన భార్య, పెద్దలు, తల్లిదండ్రులను గౌరవించలేని పిల్లలు .సక్యతలు లేని అన్నదమ్ములు , అక్కచెల్లెండ్రు వోర్వలేని బంధువులు. మంచిని చెప్పేవాళ్ళు లేరు మరియు వినెవాళ్ళు లేరు. భక్తి లేధు,భయం లేదు అంత నటన మోసంతో కూడిన ప్రవర్తన .ఇదే బ్రతుకు జీవితం అని సంతోషపడుట. మంచి చెడును గురించి చెప్పడానికి పెద్దలు చెబుతున్నా మాటలు వినడానికి కుటుంబంలో కలిసి లేకపోవటం కారణముగ ఒకరికి ఒకరు దూరం అవుతున్నారు. వుమ్మడికుటుంబాలు దేవాలయాల్లాగా వుండేవి. పెండ్లిలు కాగానే వేరు కాపురం పెట్టేస్తున్నారు పిల్లలు బాగా చదవాలని వారి భవిష్యత్తు కోసం పట్టణాలకు , అమెరికా లాంటి దేశాలకు పంపుతున్నారు లక్షలు ఖర్చుపెట్టి జీవితాలను థాకట్టు పెట్టి. తరువాత వారి పెండ్లిలు చేసి తిరిగి అమెరికాకు పంపుతున్నారు. చూసేవారు లేఖ చివరికి ఒంటరిగా భార్యభర్తలు మిగిలిపోతున్నారు. అమెరికా లాంటి దేశాలకు వెల్లినవారు తిరిగిరాక ఇక్కడ చూసేవాళ్ళు లేఖ కష్టములు కొని తెచ్చుకుంటున్నారు ప్రేమలు తగ్గి అమ్మ నాన్నలను అనాధ ఆశ్రమలలో వదిలి వేస్తున్నారు .అస్తులకోసము అన్నదమ్ములు అక్కాచెల్లెంద్రు పొట్లాడుకొంటున్నారు. ఎంతకైనా తేగించి ఆస్తులకోసం హత్యలు చేస్తున్నారు. కోర్టులకు



ఎక్కుతున్నారు. ఆప్తులు ఎవరు బంధువులు ఎవరో తెలుసుకోలేక పోతున్నారు. పిల్లలు పుట్టగానే పుట్టినరోజు పండగలు తల్లిదండ్రులు చాలా వుత్సాహంగా జరుపుతారు కానీ పిల్లలు పెరిగినకొద్ది అవసరాలు ,సమస్యలు పెరుగుతాయి ,అస్థులు కరిగి పోతాయి, తరువాత పిల్లల పెళ్లిల్లు రకారకాల పండుగలు బంధువులు ,రాకపోకలు ఆడంబరాలు ఖర్చులు. ఎవరికీ వారు కలిసి ఉండలేక చిన్న కుటుంబాలుగా ఏర్పడి, కుటుంబ బంధాలలో ఉండలేక , పిల్లలు ఉద్యోగాలకై విదేశాలు వెళ్లి అక్కడనే ఉంటున్నారు.చివరికి వొంటరి జీవితం, మిగిలేది భార్యాభార్తలే. ఇదే ఈనాటి జీవితం. ఉమ్మడి కుటుంబాలు ఇప్పుడు దాదాపుగా కనుమరుగవుతున్నాయి పిల్లల భవిష్యత్తు కోసం సంపాదన లో తల్లిదండ్రులు, జీవితాలతో సతమతం అవుతున్నారు. తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య ప్రేమ అనుబంధాలు రోజు రోజుకు తగ్గిపోతున్నాయి అశాంతి ప్రబలిపోతుంది, ఒంటరితనం పెరిగిపోయింది. ఈరోజుల్లో ఉద్యోగాలు స్థిరంగా లేవు. వ్యాపారాలు పెట్టుబడులతో రిస్క్ లో ఉన్నాయి వున్నంతలో సర్దుకోవలెను ,డబ్బు ను చూసి వాడుకోవాలి ఆధునిక పరిజ్ఞానంతో పిల్లలు, పెరిగిపోతున్న విజ్ఞాన శాస్త్ర అభివృద్ధితో సెల్ ఫోన్లు,టీవీ ,కంప్యూటర్ మొదలగు నూతన పరికరాలతో రకరకాల వ్యసనాలకు బానిస అవుతున్నారు. మద్యం ,మత్తు పదార్థాలు గంజాయి ,జూదం, బెట్టింగ్ లాంటి వ్యసనాలకు బానిసలుగా మారిపోయి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. విలువలు మంచితనం అడుగంటిపోయినాయి. నేటి సమాజంలో వనభోజనాల కోసం రిసార్టులో ప్రవేశాలు చేసుకొని సంతోషాలు గడుపుతున్నారు. కన్నవారి ప్రేమ,మమత అనురాగాల అనుబంధం, గుర్తించలేని సంతానం, ఆత్మీయ స్పర్శ కోసం కన్నవారు వృద్ధాప్యంలో ఎదురు చూస్తున్నారని ఆలోచించే వారు లేరు.

# ఖమ్మం ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మేయర్ నీరజ

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 19 తెలంగాణ పత్రిక**

ఖమ్మం నగరం పి జి కాలేజీ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిభీషన్ ను నగర మేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగందర్ తుంబురు దయాకర్ రెడ్డి ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు వేసవిలో సాయంత్రం వేళ అటవిడుపుగా అన్ని వయస్సుల వారిని ఈ ఎగ్జిభీషన్ ఆకట్టుకుంటుదని చెప్పారు. ఈ సారి జలపాతం ఎగ్జిభీషన్ ప్రత్యేక ఆకర్షణ గా పురజనుల ఆదరణ చూర గోంటు శీ దన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. వీటితో పాటు ఎన్నో ప్రత్యేక ఆకరక్షణ లు ఉన్నాయన్నారు. అనంతరం నిర్వాహకులు అమర్లపూడి బాల శౌరి,తుమ్మా అప్పిరెడ్డి,ఉమా మహేశ్వర్ రాజు, గడ్డం అచ్చయ్య, వాసు, మాట్లాడుతూ ఈ ఎగ్జిభీషన్ దాదాపు 60రోజులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నాగండ్ల దీ పక్ చౌదరి, కార్పొరేటర్



రావూరి సైదా బాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 7 రోజుల సంక్షేమ వారాన్ని అమలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

-వసతి గృహాల్లో రోజువారి కార్యక్రమాల పటిష్ఠ ప్రణాళిక
-ఈ నెల20వ తేదీ నుండి 26వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహణ
-ఇందిరమ్మ గృహప్రవేశాలు , సమ్మర్ యాక్షన్ ప్లాన్
-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారం.
-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 19 ఏప్రిల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు.ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మెట్ ద్వారా ఏడు రోజుల సంక్షేమ వారానికి సంబంధించి జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలపై సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎంపీడీవోలు , వివిధ సంక్షేమ శాఖ అధికారులు, ఆర్ సి ఓ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏడు రోజుల సంక్షేమ వారాన్ని పటిష్ట కార్యచరణ ద్వారా నిర్వహించాలని ఇందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. రోజువారి షెడ్యూల్ కార్యక్రమాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుద్ధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు చెప్పారు ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు , విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీవోలు, జడ్పి సీఈఓ ఎల్లయ్య, అన్ని సంక్షేమ శాఖల అధికారులు, ఎంపీడీవోలు, ఆర్ సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# హిందువులంతా సంఘీటతమై, హిందూ ధర్మాన్ని కాపాడాలి





-పాపన్నపేట లో హిందూ సమ్మేళనం..
-భారీ బహిరంగ సభ..
-పెద్ద ఎత్తున తరలివచ్చి న ప్రజలు..
-ఆకట్టుకున్న సంస్కృతి కార్యక్రమాలు... వక్తల ఉపన్యాసం...

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 19:(తెలంగాణ పత్రిక )

హిందువులు సంఘీటతమై హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని బ్యా తోల్. తిమ్మాయపల్లి గీత ఆశ్రమం శాంతానంద స్వామీజీ. ఆర్ఎస్ఎస్ మెదక్ జిల్లా కార్యవాహ, ఓంకార్. మహిళ ఉపన్యాసకురాలు గంగాభవాని అన్నారు... ఆదివారం నాడు మండల కేంద్రమైన పాపన్న పేటలో ని హై స్కూల్ మైదానంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు.. ఈ సమ్మేళనానికి మండల పరిధిలోని పలు గ్రామాల నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు.... ఈ బహిరంగ సభ వేదికపై వివిధ పాఠశాల విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.. సమావేశానికి ముందు భూమాత. గోమాత. గంగా మాత. తులసిమాత. గీతామాత పూజ నిర్వహించారు... ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం. సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా. యువతలో దేశభక్తి పెంపొందించడమే లక్ష్యమన్నారు...ధర్మం, సంస్కృతి, సమాజ నిర్మాణం వంటి అంశాలపై ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు... ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కార్య నిర్వహణ అధ్యక్షులు దుర్గేష్., విభాగ్ కార్యవాహ నాగ భూషణం. సంఘం నాయకులు. తోట రవి శాలె దుర్గేష్ మనోజ్ వివిధ గ్రామాల సర్పంచులు పలు పార్టీల నాయకులు. మహిళలు యువకులు . తదితరులు పాల్గొన్నారు..

# బాలయేసు కరస్పాండెంట్ పై ఎంఈఓ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు







-విధులకు జేసురాజు ఆటంకం కలిగించాడని ఆరోపణ
-తనతోపాటు సిఆర్పి సెల్ ఫోన్స్ లాక్కున్నాడని ఎంఈఓ కళావతి వెల్లడి

దేవరుప్పుల, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఆదివారం మండల విద్యాశాఖ అధికారి గుంటిపల్లి కళావతి పై దాడికి పాల్పడ్డట్టు ఆమె పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సెలవు రోజుల్లో పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్నాడని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు ఆమె ఆదివారం పాఠశాలను సందర్శించారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో తరగతులు నిర్వహిస్తుండగా ఆమె, సి ఆర్ పి తో కలిసి అక్కడకు వెళ్లారు. తరగతి గదిలో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తుండగా సెలవు రోజున ఇదేంటని ఆమె ప్రశ్నించారు. ఇంతలో కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు తరగతి గదికి చేరుకొని మీరు ఎవరు ఇది నా ఇల్లు..! సెలవు రోజున ఎందుకు వచ్చారు? అంటూ ఆమెను నిలదీశారు. ఏదైనా ఉంటే పని దినాలలో మీరు పాఠశాలకు రావాలి సెలవు రోజుల్లో రావద్దు అని హెచ్చరించారు. దీంతో ఎంఈఓ కళావతి మాట్లాడుతూ సెలవు దినాల్లో మీరు తరగతులు నిర్వహిస్తున్నారని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు తాను వచ్చానని తెలిపారు. ఆమె చెప్పిన మాటలు పట్టించుకోకుండా ఎంఈఓ కళావతి, సి ఆర్ పి సెల్ ఫోన్స్ జేసురాజు లాగేసుకున్నారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆమె అక్కడ నుంచి స్థానిక ఎస్ఐకి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి ఎస్సై ఊర సృజన్ కుమార్ వెళ్లి సర్ది చెప్పి సెల్ ఫోన్స్ ఇప్పించారు. ఆ తర్వాత ఎంఈఓ కళావతి పోలీస్ స్టేషన్ కు వెళ్లి జరిగిన విషయంపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. చెడ్డ రీత్యా చర్యలు తీసుకోవాలని ఆమె ఎస్సైని కోరారు. ఈ సందర్భంగా ఎంఈఓ కళావతి విలేకరులతో మాట్లాడుతూ బాల యేసు పాఠశాలలో ఆదివారం సెలవు రోజున విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నాడని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తాను అక్కడికి వెళ్లానన్నారు. పాఠ్యాంశాలు బోధిస్తుండగా చూస్తుండగా జేసురాజు వచ్చి దుర్భాషలాడుతూ సెల్ ఫోన్స్ లాక్కున్నాడని ఆమె వివరించారు.

# గీత కార్మికులకు కాటమయ్య సేఫ్టీ కిట్ల శిక్షణ

దేవరుప్పుల, ఏప్రిల్ 19: (తెలంగాణ పత్రిక)

మండలంలోని సీతారాంపురం, కడవెండి, రంబోజి గూడెం గ్రామాలలో ఆదివారం గీత కార్మికులకు కాటమయ్య సేఫ్టీ కిట్ల పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ రావు, జిల్లా కోఆర్డినేటర్ బాల్న వెంకటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వృత్తుల కంటే ప్రమాదకరమైంది కల్లుగీత వృత్తి అని వారు వివరించారు. అదేవిధంగా ఇప్పటివరకు జిల్లాలో 2300 మంది గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేసినట్టు వారు వెల్లడించారు. గీత కార్మికులందరూ కాటమయ్య కిట్లను వాడాలని దానివల్ల ఎలాంటి ప్రమాదం ఉండాలని సూచించారు. కిట్టు వాడటం వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగవు అని, కుటుంబాలకు కార్మికులు అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో రామోజీ గూడెం సర్పంచ్ పరిధిలో ధనలక్ష్మి భాస్కర్, ట్రైనర్ వడ్లకొండ వెంకటేష్, మొలుగూరి సంతోష్ కుమార్, గైని సోమయ్య, అంజయ్య, గుర్రం అశోక్, బండి నవీన్, పరిధుల శశి, ఉప్పునూతల స్వరూప, గైని పద్మ, గిలకత్తుల సోమలక్ష్మి, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## డిసిసి అధ్యక్షులుమల్లికార్జున్ చేతుల మీదుగా ఇంటర్ టాపర్ సానియాకు సన్మానం



కామారెడ్డి, ఏప్రిల్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లానిజాంసాగర్ మండల కేంద్రంలోని సుల్తాన్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కే. చాంద్ పాషా కుమార్తె సానియా, నిజాంసాగర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో చదువుతూ విద్యలో విశేష ప్రతిభ కనబరిచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 950/1000 మార్కులతో కాలేజ్ టాపర్గా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్న మోడల్ స్కూల్ నుంచి ఇంత మంచి ఫలితం రావడం ఆ పాఠశాల ప్రతిష్టను మరింత పెంచింది. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం, విద్యార్థుల కృషి--- ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ స్వయంగా సానియాను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఆమె సాధించిన అద్భుత విజయాన్ని కొనియాడుతూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్యార్థులకు ప్రోత్సాహం అందించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు పాల్గొని సానియాకు శుభాకాంక్షలు తెలిపారు.

## కమంచికల్ లో సిపిఐ కార్యదర్శి ల ఎన్నిక



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 19 తెలంగాణ పత్రిక

కమంచికల్ గ్రామ పంచాయితీలో పుచ్చకాయల కమలాకర్ ఆధ్వర్యంలో గ్రామ శాఖలను ఎన్నుకోవడం జరిగింది. కమంచికల్, దారేడు, పడమటి తండ కమంచికల్ సిపిఐ కార్యదర్శి గా షైక్ షాహిన్, ఉప కార్యదర్శి గా వెంకటికృష్ణ , దారేడు సిపిఐ గ్రామ కార్యదర్శి షైక్ నాగుల్ మీరా , పడమటి తండ సిపిఐ గ్రామకార్యదర్శి గా మాలోత్ శంకర్,ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్య కమలకు హాజరు అయినా ముఖ్య నేతలు.సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ..సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ సభ్యులు మొహమ్మెద్ మౌలానా .సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్ ..సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల సుధాకర్,కాలింగి మోహనరావు ,బత్తిని సితారములు, వీరభద్రం,అజ్మీరా రామూర్తి,పీట్ల కృష్ణ మూర్తి,చింతల రమేష్, పాల్గొనడం జరిగింది.సిపిఐ జిల్లా సభ్యుడు సమితి పుచ్చకాయ కమలాకర్ ఖమ్మం రూరల్ మండలం లో సిపిఐ కార్యదర్శి యువతకి ఎక్కువగా అవకాశాలు ఇవ్వడం జరిగింది సిపిఐ ని ఖమ్మం రూరల్ మండలం లో కార్యకర్తలు నుండి లీడర్ వరకు ఎప్పుడు వారి సేవలను,కృషి ని గుర్తుచేసుకున్నారు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎలక్షన్ కి ఖమ్మం రూరల్ సిపిఐ కైవసం చేసుకోవాలి అని పిలునిచ్చారు. కొత్తగా ఎన్నికైన వారికి ప్రతేకమైన ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. వీరబద్రం గారు.అజ్మీరా రామ్మూర్తి గారు.పీట్ల కృష్ణమూర్తి గారు.చింతల రమేష్ గారు..కమంచికల్ సిపిఐ గ్రామ సీనియర్ నాయకులు వేముల పల్లి రాధాకృష్ణ గారు, నువ్వుల మోహనరావు గారు, నువ్వుల వెంకట కృష్ణ గారు, అనంతుల వెంకటేశ్వర్లు గారు, జంగాల ఉపేందర్ గారు,గుండ్ర భరత్ గారు, దాసరి సత్యనారాయణ, కుసుమురి వెంకన్న, గుండ్ర నాగేశ్వరరావు బొప్పి నాగేశ్వరావు, పుట్టబత్తిని లింగయ్య, ఆలూరి వెంకటేష్, జలగం సాయి అనంతుల శారదా, అన్నెగాని కృష్ణ పల్లె నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ లలో బిసిల వాటా తేల్చాలి

సూర్యాపేటఏప్రిల్ 19 తెలంగాణ పత్రిక



మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ గాని ఇండియా కూటమి గాని వ్యతిరేకం కాదని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు , 18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023లోనే ఈ బిల్లు పాస్ అయిందని అయినప్పటికీ 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి మహిళా రిజర్వేషన్ లు అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని, కానీ బీసీ మహిళల కు కూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారని, అందుకు బిజెపి ఒప్పుకోలేదని ఆయన అన్నారు. 30 ఏళ్ల నుంచి ఈ బిల్లు పెండింగ్ లో ఉందని, అప్పట్లో శరద్ యాదవ్, లల్లు ప్రసాద్ యాదవ్ ములాయం సింగ్ యాదవులు బీసీ మహిళలకు రిజర్వేషన్ లు ఇవ్వాలని బిల్లు కు అడ్డు చెప్పారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని బిజెపి దుష్ప్రచారం చేస్తుందని ఆయన అన్నారు. బిసి మహిళకు రిజర్వేషన్ కల్పిస్తేనే తాము ఒప్పుకుంటామని 2023 లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధి తెలియజేశారని అన్నారు. ఇప్పుడు కొత్తగా బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టి కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని, బిజెపికి చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్లలో బీసీల వాటా తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బయ్య మల్లికార్జున్,హమీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త జానర్ ట్రై చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్...

# హారర్ అంటే హారరే!

ఏప్రిల్ 19: (తెలంగాణ పత్రిక)

టాలీవుడ్‌లో భారీ బడ్జెట్, కమర్షియల్ చిత్రాలకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఇప్పుడు కొత్త జానర్‌లోకి అడుగుపెట్టింది. తొలిసారిగా ఓ పక్కా హారర్ సినిమాను నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రానికి 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పకుడిగా వ్యవరించడం విశేషం. '418' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో రక్తం మరకలతో ఉన్న ఒక పాత తలుపుపై '418' అనే నంబర్ కనిపిస్తోంది. ఇది సినిమా కథాంశంపై ఉత్కంఠను రేకెత్తిస్తోంది. "హారర్ సినిమాల్లో నవ్వింది చాలు.. ఇక భయపడాల్సిన సమయం వచ్చింది" అనే ట్యాగ్‌లైన్‌ను పోస్టర్‌పై జతచేశారు. ఇటీవల కాలంలో హారర్ కామెడీలు ఎక్కువైన నేపథ్యంలో, ప్రేక్షకులకు అసలైన భయాన్ని పరిచయం చేసేందుకే ఈ సినిమాను తీస్తున్నట్లు చిత్రబృందం స్పష్టం చేసింది. కీర్తన్ నాదగౌడ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడల్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ప్రశాంత్ నీల్ వంటి స్టార్ డైరెక్టర్ ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఆయన సినిమాల్లో ఉండే డార్క్ థీమ్, ఇంటెన్స్ మూడ్ ఈ హారర్ చిత్రానికి అదనపు బలం అవుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.




# నా మాటలను వక్రీకరించారు.. నేను అలాంటి వాడిని కాదు

ఏప్రిల్ 19: (తెలంగాణ పత్రిక)

రామాయణం, హిందూ ధర్మంపై ఇటీవల తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో నటుడు ప్రకాశ్ రాజ్ స్పందించారు. తన మాటలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో ద్వారా వివరణ ఇచ్చారు. ఇటీవల ఓ సాహితీ కార్యక్రమంలో తాను చేసిన పూర్తి ప్రసంగాన్ని వదిలేసి, అందులోని కొన్ని భాగాలను మాత్రమే తీసుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రకాశ్ రాజ్ పేర్కొన్నారు. తాను శ్రీరాముడిని కించపరిచానని, హిందువుల మనోభావాలను దెబ్బతీశానని జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను అన్ని ధర్మాలను సమానంగా గౌరవిస్తానని, ఎవరినీ తక్కువ చేసే ఉద్దేశం తనకు లేదని తెలిపారు. సమాజంలోని లోపాలను ప్రశ్నిస్తున్నందుకే తనపై కొందరు రాజకీయ నాయకులు 'హిందూ వ్యతిరేకి' అనే ముద్ర వేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే తన గొంతు నొక్కేందుకు ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం తాను పొలం పనులతో తీరిక లేకుండా ఉన్నానని, ఆ పనులు పూర్తయ్యాక ఈ విషయంపై మరింతగా మాట్లాడతానని ప్రకాశ్ రాజ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.



# పంథా మార్చిన జక్కన్న.. మహేశ్ సినిమా షూటింగ్‌కు లాంగ్ బ్రేక్

ఏప్రిల్ 19: (తెలంగాణ పత్రిక)

సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి' షూటింగ్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త వెలువడింది. షూటింగ్ షెడ్యూళ్ల విషయంలో ఏమాత్రం రాజీ పడని జక్కన్న, ఈ సినిమా చిత్రీకరణకు ఏకంగా నెల రోజుల పాటు విరామం ప్రకటించడం ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా నటీనటులు, సాంకేతిక బృందం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఒక భారీ సెట్‌లో మహేశ్ బాబుపై కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ నేతృత్వంలో ఒక పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాట పూర్తి కాగానే, మే నెల మొత్తం షూటింగ్‌కు బ్రేక్ ఇవ్వాలని రాజమౌళి నిర్ణయించారు. సాధారణంగా చిత్రీకరణలో విరామాలకు ఇష్టపడని జక్కన్న, యూనిట్ శ్రేయస్సు కోసం తన పంథా మార్చుకోవడం విశేషం. ఈ విరామ సమయంలో ఆయన పోస్ట్ ప్రొడక్షన్, వీఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్ పనులపై దృష్టి సారించనున్నారు. ఇప్పటికే ఈ చిత్రం షూటింగ్ 80 శాతం పూర్తయినట్లు సమాచారం. భారత సినీ చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో సుమారు రూ. 1400 కోట్లకు పైగా వ్యయంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'వారణాసి' ఒక గ్లోబ్‌ట్రోటింగ్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రమని, కథాంశం క్రీస్తు శకం 512 నుంచి భవిష్యత్తులోని 2027 వరకు సాగుతుందని తెలుస్తోంది. సోషియో-ఫాంటసీ, సైన్స్ ఫిక్షన్ అంశాలతో ఇది ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుంది. ఈ చిత్రంలో మహేశ్ బాబు 'రుద్ర' అనే శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్రను హనుమంతుడి లక్షణాల స్ఫూర్తితో రాజమౌళి డిజైన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. మహేశ్‌కు జోడీగా గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకిని'గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ప్రకాశ్ రాజ్ కూడా ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రత్యేకంగా 1.43:1 IMAX ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్న తొలి నాన్-ఇంగ్లీష్ చిత్రంగా 'వారణాసి' రికార్డు సృష్టించనుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ సినిమాను 2027 ఏప్రిల్ 7న శ్రీరామనవమి కానుకగా ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.



## తెలుగు టు హిందీ... చేతి నిండా ప్రాజెక్టులతో

# రాశీ ఖన్నా ఫుల్ బిజీ

ఏప్రిల్ 19: (తెలంగాణ పత్రిక)

తెలుగులో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి రాశీ ఖన్నా, ప్రస్తుతం బాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలతో దూసుకెళ్తున్నారు. దక్షిణాదిలో విజయవంతమైన కెరీర్‌ను కొనసాగిస్తూనే, హిందీలోనూ చేతి నిండా క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా మారారు. ప్రస్తుతం ఆమె ప్రముఖ దర్శకుడు అనీస్ బాజ్మీ తెరకెక్కిస్తున్న ఓ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అక్షయ్ కుమార్, విద్యా బాలన్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా, రాశీ ఖన్నా కీలక పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ సెట్లోని సరదా క్షణాలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు. సహనటి విద్యా బాలన్ తనకు ప్రేమగా ఓ బాక్స్ డోనట్స్ బహుమతిగా ఇచ్చారని, ఆ ఫొటోలను షేర్ చేశారు. "ఈ డోనట్స్ అందించిన స్వీటెస్ట్ విద్యా బాలన్ మ్యామ్‌కు థ్యాంక్స్" అంటూ తన పోస్టులో రాశీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రాశీ ఖన్నా నటించిన 'లుక్కే' అనే వెబ్ సిరీస్ మే 8న అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. 8 ఎపిసోడ్ల ఈ మ్యూజికల్ యాక్షన్ డ్రామా సిరీస్‌లో ఆమె ప్రధాన పాత్ర పోషించారు. వీటితో పాటు షాహిద్ కపూర్, విజయ్ సేతుపతిలతో కలిసి 'ఫర్జీ' సీజన్ 2లో, విక్రాంత్ మాస్సేతో 'తలాఖో మే ఏక్', ఆర్. మాధవన్‌తో 'బ్రిడ్జ్' వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు కూడా రాశీ చేతిలో ఉన్నాయి.



## రెండోసారి తల్లిదండ్రులు కాబోతున్న

# దీపికా, రణ్‌వీర్.. వినూత్నంగా ప్రకటన!

ఏప్రిల్ 19: (తెలంగాణ పత్రిక)

బాలీవుడ్ స్టార్ కపుల్ దీపికా పదుకొణె, రణ్‌వీర్ సింగ్ తమ జీవితంలోకి మరో చిన్నారికి స్వాగతం పలకబోతున్నారు. దీపికా రెండోసారి గర్భవతి అయినట్లు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ శుభవార్తను వారు పంచుకున్న తీరు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో దీపికా ఒక క్యూట్ ఫొటోను పోస్ట్ చేశారు. ఆ ఫొటోలో వారి మొదటి కుమార్తె దువా, పాజిటివ్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్‌ను చేతిలో పట్టుకుని కనిపించింది. ఈ పోస్ట్‌కు దీపికా ఎలాంటి క్యాప్షన్ రాయకుండా కేవలం రెండు దిష్టిచుక్క ఎమోజీలను మాత్రమే జతచేశారు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అవ్వగా, అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. నటి భూమి పెడ్నేకర్ "కంగ్రాట్యులేషన్స్" అని కామెంట్ చేయగా, సమంత, పరిణీతి చోప్రా కూడా రెడ్ హార్ట్ ఎమోజీలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. 2018 నవంబర్ 14, 15 తేదీల్లో ఇటలీలోని లేక్ కోమోలో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్న ఈ జంటకు, 2024 సెప్టెంబర్ 8న మొదటి సంతానంగా కుమార్తె దువా జన్మించింది. "దువా అంటే ప్రార్థన అని అర్థం. మా ప్రార్థనలకు సమాధానంగా తను వచ్చింది" అంటూ అప్పట్లో వారు ఎంతో అర్థవంతమైన పోస్ట్ పెట్టారు. ఇప్పుడు దువా పుట్టిన ఏడాదిన్నర లోపే రెండో బిడ్డ రాక గురించి ప్రకటించడం విశేషం. సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన 'గోలియోం కీ రాస్‌లీలా రామ్-లీలా' సినిమా సెట్స్‌లో వీరి ప్రేమకథ మొదలైంది. 2015లో మాల్దీవుల పర్యటనలో రణ్‌వీర్, దీపికాకు ప్రపోజ్ చేశారు. మూడేళ్ల పాటు తమ ఎంగేజ్‌మెంట్ విషయాన్ని రహస్యంగా ఉంచి, ఆ తర్వాత పెళ్లితో ఒక్కటయ్యారు. ఆన్-స్క్రీన్, ఆఫ్-స్క్రీన్ కెమిస్ట్రీతో ఎంతగానో ఆకట్టుకున్న ఈ జంట 'బాజీరావ్ మస్తానీ', 'పద్మావత్', '83' వంటి పలు విజయవంతమైన చిత్రాల్లో కలిసి నటించారు. ఇప్పుడు రెండో బిడ్డ రాకతో వీరి కుటుంబంలో ఆనందం రెట్టింపు అయింది.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143